## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


# నిజం చెప్తుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | సోమవారం | 06-04-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:133 | పేజీలు: 4 | వెల: రూ.1/-

భారతీయుల భద్రతే

## తొలి ప్రాధాన్యత

- గల్ఫ్ దేశాల నుంచి భారత్‌కు మరిన్ని విమాన సర్వీసులు
- యూఏఈ నుంచి ఆదివారం 90 ప్రత్యేక విమానాలు రాక
- ఇరాన్‌లో చిక్కుకున్న 345 మంది జాలర్లు స్వదేశానికి వాపస్

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్05

గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు విమాన సర్వీసుల పరిస్థితి మెరుగుపడుతోంది. ఆదివారం ఒక్కరోజే యూఏఈ నుంచి 90 ప్రత్యేక విమానాలు భారత్‌కు చేరుకోనున్నాయని అధికారిక ప్రకటన వెల్లడించింది. సౌదీ అరేబియా, ఒమన్ నుంచి కూడా విమానాలు నడుస్తున్నాయి.




తిరుమల కొండపై

## భక్తుల రద్దీ

- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వెలుపల శిలాతోరణం వరకు బారులు
- సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం

తిరుమల,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు.



అమెరికా విమానాన్ని

## కూల్చేశాం

- అమెరికాకు చెందిన సీ-130 విమానాన్ని కూల్చివేసినట్లు ప్రకటించిన ఇరాన్
- అమెరికాకు త్వరలో పెద్ద సర్‌ప్రైజ్ ఇస్తామని తీవ్ర హెచ్చరికలు

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్05

అమెరికాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాకు చెందిన సీ-130 రవాణా విమానాన్ని తాము కూల్చివేసినట్లు ఆదివారం వెల్లడించింది. చిక్కుకుపోయిన ఒక అమెరికన్ సైనికుడిని గుర్తించేందుకు యూఎస్ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా ఈ ఘటన జరిగిందని పేర్కొంది.




ప్రజాస్వామ్యానికి ప్రతీకగా

# నూతన భవనం

### రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు.. శంకుస్థాపన చేసిన సీజేఐ

- రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం
- హైకోర్టు భవన శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

## భారత్ దాడి చేస్తే ఊరుకోం

### కోల్‌కతాపై విరుచుకుపడతామన్న పాక్ మంత్రి

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్05

తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కుదేలవుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సతమతమవుతున్న పాకిస్థాన్, మరోసారి భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కింది. భవిష్యత్తులో భారత్ తమపై ఎలాంటి సైనిక చర్యకు పాల్పడినా, ఈసారి కోల్‌కతా నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.



## అల్లూరి జిల్లాలో భూకంపం..

- రిక్టర్ స్కేల్‌పై 4.4గా నమోదైన భూకంప తీవ్రత
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

అమరావతి,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

అల్లూరి సీతారామరాజు జిల్లాలో శనివారం అర్ధరాత్రి భూప్రకంపనలు సంభవించాయి. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో భూమి కంపించడంతో నిద్రలో ఉన్న ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళితే.. శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో పాడేరు, హుకుంపేట, పెదబయలు, అరకులోయ మండలాల్లో సుమారు 30 సెకన్ల పాటు భూమి కంపించింది.

తెలంగాణ రాజకీయాల్లో

# పెను ప్రకంపనలు!

- కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు పెట్టే యోచన
- ఈ నెల 25న పార్టీ ఆవిర్భావం.. జయశంకర్ సిద్ధాంతాలే స్ఫూర్తి
- జెండాలో గులాబీ రంగు ఉండదు.. కాంగ్రెస్‌తోనే ప్రధాన పోరు అన్న కవిత
- మహిళా రిజర్వేషన్ వస్తే సిద్దిపేట లేదా గజ్వేల్ నుంచి పోటీ చేసే అవకాశం



హైదరాబాద్,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.



బాబూ జగ్జీవన్ రామ్‌కు

## సీఎం చంద్రబాబు ఘన నివాళి

- అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అమోఘమన్న సీఎం చంద్రబాబు
- విద్యార్థి దశ నుంచే అంటరానితనంపై పోరాడిన సంస్కర్త అని వ్యాఖ్య
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని భావితరాలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపు

అమరావతి,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషి చేసిన ధీరుడని ఆయన కొనియాడారు. ఈ మేరకు చంద్రబాబు ఆదివారం సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు.

తీవ్ర ఉద్రిక్తతల మధ్యే కొనసాగుతున్న

## భారత నౌకల రాకపోకలు

- తీవ్ర ఉద్రిక్తతల నడుమ హర్మూజ్ దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'
- పశ్చిమాసియా సంక్షోభం తర్వాత ఈ మార్గాన్ని దాటిన 9వ ట్యాంకర్ ఇది

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్05

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా 'గ్రీన్ ఆశా' అనే భారత జెండాతో కూడిన ఎల్పీజీ నౌక ఈ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం.



## పిక్చర్ అభీ బాకీ హై..

### సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్

న్యూఢిల్లీ,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు.





ఏపీలోని 5 గ్రామాలను

## తెలంగాణలో కలపండి

- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన

హైదరాబాద్,ఏప్రిల్05,(నిజం చెప్తుతాం)

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో 'కూటమి' జోరు

### జన్నారంలో మిన్నంటిన సంబరాలు!!





జన్నారం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను బీజేపీ-బీఆర్ఎస్ కూటమి కైవసం చేసుకోవడంతో జన్నారం మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది.చైర్మన్గా బీజేపీకి చెందిన అంకం మౌనిక మహేందర్,వైస్ చైర్మన్గా బీఆర్ఎస్కు చెందిన ఎండి సోయాబ్ హుస్సేన్ గెలుపొందడంపై ఇరు పార్టీల నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని జన్నారం మండల బిఆర్ఎస్,బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బాణాసంచా కాల్చి సందడి చేశారు.ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రెండు పార్టీల నాయకులు కలిసికట్టుగా సంబరాల్లో పాల్గొనడం విశేషం.ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించాలని,కొత్తగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండలానికి చెందిన బిఆర్ఎస్ మరియు బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్ జీవన్ రాం

ఇచ్చోడా, ఏప్రిల్ 5 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)బాబు జాగ్ జీవన్ రాం జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జాగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెరడిగొండ నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన బాబుజీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ




రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ప్రతాప్, వెంకటేష్, శ్రీను, విలాస్, ఉత్తమ్, సంతోష్, అశోక్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు

# బాపు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలు

ఇచ్చోడ ఏప్రిల్ 05,ఆ(నిజం చెపుతాం)ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో... బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో... స్థానిక చౌరస్తా లో భారత మాజీ ఉప ప్రధాని , భారత మాజీ న్యాయ మంత్రి..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడప జలై జాకు, బి.ఆర్.ఎస్.మండల కన్వీనర్ ఏనుగు కృష్ణా రెడ్డి ,మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతం కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీ నిమ్మల శివ కుమార్ రెడ్డి,బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్ర శేఖర్, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, వార్డు సభ్యుడు పెరుమాండ్ల స్వామి,మైనార్టీ నాయకుడు అబ్దుల్ రషీద్,అరుగుల గణేష్,ముక్కా శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు పొనకంటి ఆశన్న, సిరిసిల్ల భూమయ్య,దుబ్బాక సుభాష్, గాయక్వాడ్ గణేష్, బొజ్జ రవి, చీటీ రవి, మైల మహేష్,



గోనె లక్ష్మీ మరియు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కొత్తూరు లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడు రేణిగుంట శివ , ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్,కోశాధికారి జల్లి దుర్గయ్య, కార్యదర్శులు మేడపట్ల వెంకటేష్,మచ్చ జనార్ధన్, నంది లక్ష్మణ్, మచ్చ నాగేష్ దుబ్బాక చందు ,సభ్యులు.. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి. ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి



**.కుప్పిటి ప్రాజెక్టుపై, యూనివర్సిటీ పై స్పష్టత ఇవ్వాలి**

**.బజార్ హత్నూర్ మండలం కేంద్రంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి**

**. పిప్పిరి ప్రక్కనున్న వర్తమన్నూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి.**

**ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

ఇచ్చోడ ఏప్రిల్ 05,(నిజం చెపుతాం ఆ) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ, నేడు సోమవారం రోజున బోథ్ నియోజవర్గశీ. బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ,రేవంత్ రెడ్డి వస్తున్నందున వారి రాకను స్వాగతిస్తూ వారి దృష్టికి పలు సమస్యలు తీసుకువస్తున్నాం దశాబ్దాల కాలం పాటు బోథ్ నియోజవర్గం వివక్షతకు అణిచివేతకు గురవుతుంది, పుష్కలమైన జల సంపద, అటవీ ఆహ్లాదకరమైన వాటర్ ఫాల్స్, పురాతనమైన సిరిచేల్మా మల్లికార్జున స్వామి ఆలయం పుణ్యక్షేత్రాలు ఉన్నా కూడా నాటి స్వాతంత్ర పోరాటంతో మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు తిరుగుబాటుకు తిలకం దిద్ది అలుపెరుగని పోరాటం చేసిన ఎందరో ఉద్యమకారులు కలిగిన నేల ఈ ప్రాంతం, కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు అభివృద్ధిలో సంక్షేమంలో అడుగడుగునా వివక్షతకు అణిచివేతకు గురవడం బాధాకరం, ఇలాంటి పరిస్థితుల్లో మీ ప్రజా పాలన రావడానికి ఈ ప్రాంతం నుంచి పీపుల్స్ పాదయాత్ర ప్రారంభమైందని దాని ద్వారా అధికారంలోకి రావడం శుభ పరిణామంగా భావిస్తున్న ఈ నేపథ్యంలో అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్న ఈ ప్రాంత అభివృద్ధి సంక్షేమంపై దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న కుపిటి ప్రాజెక్టు మరియు యూనివర్సిటీ, బజారత్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ శాశ్వత కార్యాలయాలు, అలాగే పిప్పిరి గ్రామానికి ఆనుకొని ఉన్న మెజార్టీ 80 శాతం ఆదివాసులు ఉన్న వర్తమానూరు గ్రామాన్ని దత్తత తీసుకోవాలని, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పక్షాన విజ్ఞప్తి.

ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్కుంట సుభాష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెల్లి నవీన్ మాదిగ, ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, తరుడి శంకర్ ఓయు యూనివర్సిటీ విద్యార్థి నేతలు లక్ష్మీకాంత్

కడదారపు నవీన్, పరమేష్, చందల అశోక్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీ అయోధ్య పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు

నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...నిర్మల్ డిపో ఆధ్వర్యంలో కాశీ అయోధ్య యాత్ర బస్సు బయలుదేరిందని డిపో నిర్వాహకుడు పండరి తెలిపారు. ఈ బస్సు మైహార్ ప్రయాగరాజ్ కాశీ అయోధ్య నైమిశారణ్యం ఉజ్జయిని ఓంకారేశ్వర్ పుణ్యక్షేత్రాలకు వెళ్లి వస్తుందని



ప్రయాణికులు ఈ ప్రయాణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నిర్మల్ డిపో నుండి ప్రత్యేక ప్యాకేజీలతో నడుపుతున్న ఈ బస్సులకు భక్తుల నుండి మంచి స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. ప్రయాణంలో భక్తులకు

పేర్కొన్నారు. ప్రయాణికుల ఆదరణతో అయోధ్యకు బస్సు వెళ్లడం ఇది నాలుగో సారి అని వివరించారు. ఈ యాత్ర ముగిసి తిరిగి రాగానే గోవా రామేశ్వరం పర్యటన ఉంటుందని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని ప్రకటించారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ సామాజిక న్యాయ పోరాట యోధుడు జగ్జీవన్ రామ్ నిర్మల్ లో ఘనంగా జయంతి వేడుకలు

నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):... సమానత్వం సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ బాధ్యుడు కూచాడి శ్రీహరి రావు మున్సిపల్ ఉపాధ్యక్షుడు అప్పాల గణేష్ చక్రవర్తి కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ రహదారిలో ఆయన విగ్రహ ఏర్పాటుకు ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయ సాధకుడని ప్రశంసించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందని



తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సోమ భీమ్ రెడ్డి ఆత్మ కమిటీ అధ్యక్షుడు రామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి న్యాయవాది గాజుల రవికుమార్ కౌన్సిలర్ కత్తి నరేందర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు సాదా సుదర్శన్ సంఘం అధ్యక్షుడు లింగన్న ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కోశాధికారి ముత్యం పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ పీఠం కైవసం రేపు ప్రజావాణి రద్దు

నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):.. ఖానాపూర్ మున్సిపాలిటీ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీ అధ్యక్షురాలిగా అంకం మౌనిక ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు చేతులు ఎత్తి తమ మద్దతు తెలియజేయగా ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పదవీ రీత్యా సభ్యుడిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం అంకం మౌనిక మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ప్రమాణ స్వీకారం చేశారు. అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా బందోబస్తును జిల్లా పోలీస్ అధికారి జానకి షర్మిల అదనపు పోలీస్ అధికారి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంస్థ అధికారి యువరాజ్ మర్మాట్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ప్రత్యేక అధికారి జీవరత్నం రెవెన్యూ డివిజన్ అధికారి రత్నకళ్యాణి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తహసిల్దార్ సుజాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.మరో వార్తలో సోమవారం



నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 6న రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటన ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల దృష్ట్యా జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నందున రేపు కలెక్టరేట్ లో వినతుల స్వీకరణ ఉండదని స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కోరారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు ఊహించని షాక్: బీజేపీ-బీఆర్ఎస్ 'దోస్తీ'.. అధికార పీఠం కైవసం!

జన్నారం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం న్యూస్)నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ రాజకీయాలు అనూహ్య మలుపు తిరిగాయి.చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.రాష్ట్ర రాజకీయాల్లో బద్ధశత్రువులుగా ఉండే బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు స్థానికంగా చేతులు కలపడం సర్వత్రా చర్చనీయాంశమైంది.ఈ రెండు పార్టీల 'కూటమి' దెబ్బకు కాంగ్రెస్ వ్యూహం చిత్తుకాగా,మున్సిపల్ పీఠాన్ని బీజేపీ,బీఆర్ఎస్ కైవసం చేసుకున్నాయి.

హస్తం పార్టీ ఆశలు ఆవిరి

మొత్తం 12 మంది కౌన్సిలర్లు,ఒక ఎక్స్ అఫీషియో (ఎమ్మెల్యే) సభ్యుడితో కలిపి 13 ఓట్లు ఉన్న ఖానాపూర్లో మ్యాజిక్ ఫిగర్ అందుకోవడం కాంగ్రెస్కు సవాల్గా మారింది.వాస్తవానికి కేవలం 3 స్థానాల్లోనే గెలిచిన కాంగ్రెస్,ఒక స్వతంత్ర అభ్యర్థి మద్దతుతో పాటు,బీఆర్ఎస్ నుంచి ఒక కౌన్సిలర్ను తనవైపు తిప్పుకుంది.ఎమ్మెల్యే ఓటుతో కలిపి బలం 6కు చేరడంతో,మరో ఒక్క ఓటును మేనేజ్ చేసి అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ వేసిన భారీ ప్లాన్ చివరి నిమిషంలో బెడిసికొట్టింది.

బలం చాటుకున్న బీజేపీ - బీఆర్ఎస్

కాంగ్రెస్ను అధికారానికి దూరంగా ఉంచడమే లక్ష్యంగా బీజేపీ,బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాయి.ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల బలం ఒక్కటవ్వడంతో సమీకరణాలు మారిపోయాయి.మున్సిపల్ చైర్పర్సన్గా అంకం మౌనిక (బీజేపీ) విజయం సాధించారు.వైస్ చైర్మన్గా షోయబ్




హుస్సేన్ (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు.ఉత్కంఠభరితంగా,రాజకీయ ఉద్రిక్తతల నడుమ సాగిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల్లో అధికార పార్టీ కుటిల ప్రయత్నాలు,అడ్డంకులను ధీటుగా ఎదుర్కొంటూ ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టి ఘన విజయం సాధించబడింది.మూడు సార్లు వాయిదా పడిన ఈ ఎన్నికల్లో చివరకు ప్రజల తీర్పే గెలిచింది.బీఆర్ఎస్-బీజేపీ ఐక్యబలం స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ నేతృత్వంలో కార్యకర్తలు,నాయకులు అపార ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.పటాకులు పేల్చుతూ,మిఠాయిలు పంచుకుంటూ విజయం ఆనందాన్ని పంచుకున్నారు.ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును గౌరవంగా స్వీకరించి,ఖానాపూర్ అభివృద్ధి దిశగా కట్టుబడి పనిచేస్తామని నాయకులు తెలిపారు.

# జన్నారం అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలి

### గ్రామగ్రామాన రగులుతున్న ఉద్యమ సెగ!

జన్నారం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలాన్ని ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతమైంది.ఆదివారం కామన్ పల్లి గ్రామ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,నాయకులు ఈ పోరాట ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు.కవ్వాల్ పేరు ప్రపంచానికి తెలుసు.. కానీ అభివృద్ధి ఎక్కడ?ఈ సందర్భంగా గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ..కవ్వాల్ టైగర్ రిజర్వ్ కారణంగా జన్నారం పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తున్నప్పటికీ,స్థానికంగా అభివృద్ధి మాత్రం ఆమడదూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.టైగర్ జోన్ నిబంధనల పేరుతో భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలను గోదావరి అవతలికి నెట్టివేసినా ఆశ్చర్యపోనవసరం లేదని హెచ్చరించారు."ప్రభుత్వాలకు జంతువుల మీద ఉన్న ప్రేమ మనుషుల మీద లేదు" అంటూ వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రాజకీయ కుట్రలపై ధ్వజం

గతంలో లక్షెట్టిపేట నియోజకవర్గంలో ఉన్న జన్నారాన్ని, ప్రస్తుతం ఖానాపూర్ నియోజకవర్గంలో కలపడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాడు లక్షెట్టిపేట నియోజకవర్గాన్ని మంచిర్యాలలో కలిపినప్పుడు ఇక్కడి నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.కొందరు నాయకులకు పదవులు,డబ్బు మీద ఉన్న ఆశ ప్రజల సమస్యలపై లేదని,ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమ కాలంలో ఆంధ్రా నాయకుల పంచన చేరిన వారి వల్లే రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందని,ఇప్పుడు కూడా జన్నారం నియోజకవర్గం అవసరం లేదనే వారు అచ్చం అలాగే వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

టైగర్ జోన్ ఆంక్షలతో బతుకు భారమైంది

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ మాట్లాడుతూ..టైగర్ జోన్ పరిధిలో ఉండటం వల్ల సామాన్యుల బతుకులు చితికిపోతున్నాయని పేర్కొన్నారు.ఇళ్లు నిర్మించుకుందామంటే ఇసుక దొరకని పరిస్థితి.చనిపోయిన వారిని దహనం చేయడానికి కట్టెలు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పశువులను అడవికి పంపే వీలు లేదు.వడ్డెర,మేదరి,ఆదివాసి,గిరిజన,ఎస్సీ,బీసీ వర్గాలు అడవి ఉత్పత్తులపై ఆధారపడి బతికే అవకాశాన్ని నిబంధనల పేరుతో కాలరాస్తున్నారని ఆరోపించారు.తెలంగాణను ఏ విధంగానైతే పోరాడి సాధించుకున్నామో,అదే స్ఫూర్తితో జన్నారం నియోజకవర్గం అయ్యే వరకు ప్రతి పల్లె నుండి ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు జునుగురు గణేష్,సిఐటియు నాయకులు అంబటి లక్ష్మణ్,బీసీ సంఘం నాయకులు సాంబారి మల్లేష్,రాగి రవి,బైకం సత్తయ్య,నేతకాని సంఘం అధ్యక్షులు గంధం చిన్నన్న,ఉపాధ్యక్షులు జునుగురు లచ్చన్న,దుర్గం రాజన్న,తాళ్లపల్లి రాజేశ్,మహేష్,జునుగురు గంగన్న,సుదర్శన్,దుర్గం ప్రవీణ్,కామెర దినేష్,జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ చదువుల గంటకు అంతర్జాతీయ గుర్తింపు వర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిర్వహిస్తున్న చదువుల గంట కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో రికార్డులు సాధించింది. నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ తో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ విద్యావేత్త పురస్కారం లభించాయి. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక యూకే మిర్రర్ మొదటి పేజీలో బాసర విద్యాలయం ముఖచిత్రం ప్రచురితమై ప్రత్యేక కథనం రావడం గమనార్హం. ఈ విజయానికి విద్యార్థుల కృషి ఉద్యోగుల పర్యవేక్షణే కారణమని ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా విభాగం సహ డీన్ శేఖర్ ఇంజనీరింగ్ విభాగం సహ డీన్ మహేష్ శాస్త్ర సామాజిక విభాగం సహ డీన్ విఠల్ విద్యార్థుల సంక్షేమ డీన్ నాగరాజు గుజ్జరి శంకర్ అజయ్ రేవల్లి మధుసూదన్ రాములు రాకేష్ రెడ్డి బావ్ సింగ్ సైదులు శ్యాంబాబు హరికృష్ణ శ్యాం సుందర్ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.మరో వార్తలో బాసర విశ్వవిద్యాలయంలో మాజీ ఉప ప్రధాని సామాజిక సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉ



పకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా దేశ పురోగతిలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధికారులు శేఖర్ మహేష్ విఠల్ నాగరాజు తో పాటు బోధన బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని నివాళు లు అర్పించారు.

# మురళీధర్ పదవి విరమణ సన్మానం వాసవి కన్యకాపరమేశ్వరి వార్షికోత్సవం

నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):..పశు వైద్య సహాయ అధికారి మురళీధర్ పదవి విరమణ సందర్భంగా నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముధోల్ శాసనసభ్యుడు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీధర్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సేవా కాలంలో మురళీధర్ చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. పశుసంవర్ధక రంగంలో ఆయన అందించిన సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆరోగ్యంగా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.మరో వార్తలో భైంసా పట్టణంలోని సంతోషిమాత నగర్ లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూడవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యుడు పవార్ రామారావు ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు ఎస్పీ ఘన నివాళి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం



నిర్మల్ ఏప్రిల్ 5 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...భారత దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉప ప్రధాన మంత్రి భారత దేశ మొట్ట మొదటి కార్మిక శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆయన చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా సామాజిక న్యాయ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.మరో వార్తలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల స్వీయ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం ఉదయమే ఎస్పీ ఖానాపూర్ మున్సిపాలిటీ వద్దకు చేరుకొని ముందస్తుగా భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించారు. మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు కవాతు నిర్వహించి ప్రజల్లో నమ్మకం కల్పించారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు చర్యలు అమలు చేశారు. అదనపు బలగాలను మోహరించి ప్రవేశ నిష్క్రమణ మార్గాల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు నిఘా కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించడంతో పాటు ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించారు. విధులు నిర్వహించిన శివంగి మహిళా బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఎన్నికల పర్యవేక్షణలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి నిర్మల్ సహాయ ఎస్పీ సాయి కిరణ్ ఖానాపూర్ నిరీక్షకుడు అజయ్ సోన్ నిరీక్షకుడు గోవర్ధన్ రెడ్డి నిర్మల్ గ్రామీణ నిరీక్షకుడు కృష్ణ రిజర్వ్ నిరీక్షకుడు రామ్ నిరంజన్ రావు ఉప నిరీక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గారికి ఘనంగా జయంతి వేడుకలు

నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం నేడు పరిగి మున్సిపాలిటీ పరిధిలోని బాబు జెగ్జివన్రామ్ జయంతి సందర్బంగా వారి విగ్రహాలకు పూలమాలలతో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి బిఆరెస్ నాయకులతో కలిసి వారిని సత్కారంచడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా రాజకీయ ప్రముఖులు,భారత ప్రజలు, విద్యార్థులు, రైతులు, శ్రామికులు ఘన నివాలు లు అర్పించారు

స్వాతంత్ర్య పోరాటం: మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, క్విట్ ఇండియా ఉద్యమం వంటి వాటిలో జైలుకు వెళ్లారుభారతదేశ చరిత్రలో అత్యధిక కాలం (30 ఏళ్లకు పైగా) కేంద్ర కేబినెట్ మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయన సొంతం.లి

1971 భారత-పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థవంతంగా వ్యవహరించి, బంగ్లాదేశ్ ఏర్పాటుకు కృషి చేశారు.

జగ్జీవన్ రామ్ గారి జయంతి రోజున జరుపుకునే సమతా దివస్సందర్భంగా,సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్, ఆర్ ఆంజనేయులు, సంపత్ కుమార్, కౌన్సిలర్ జె ఏ సి రవి, కౌన్సిలర్ నరేష్, కౌన్సిలర్ శ్రీనివాస్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ అశోక్ సర్పంచ్ రాంచంద్రయ్య శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## సుఖ ప్రసవాలకు కేరాఫ్ అడ్రస్...

# మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ..!

### జిల్లా కలెక్టర్ చొరవతో పీహెచ్‌సీలో రూ. 5 లక్షల విలువైన కొత్త వైద్య పరికరాలు..!

మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్భిణీ స్త్రీలకు వరప్రదాయినిగా మారుతోంది. ఇక్కడ అనుభవజ్ఞులైన వైద్య బృందం ఆధ్వర్యంలో సుఖ ప్రసవాలు విజయవంతంగా జరుగుతున్నాయని ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి తెలిపారు. ఆదివారం మఠంపల్లి మండలం చెన్నయ్యపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళకు వైద్యులు విజయవంతంగా నార్మల్ డెలివరీ చేశారు.

### అధునాతన సౌకర్యాలు - కలెక్టర్ ప్రత్యేక చొరవ..!

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని డాక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సుమారు 5 లక్షల రూపాయల విలువైన అధునాతన వైద్య సామాగ్రిని మఠంపల్లి పీహెచ్‌సీకి మంజూరు చేశారని, ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆమె వివరించారు.

### నార్మల్ డెలివరీతోనే ఆరోగ్యం.. ఆదా..!

గతంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా నెలకు 20 నుండి



30 వరకు నార్మల్ డెలివరీలు చేసిన అనుభవం తమ సిబ్బందికి ఉందని డాక్టర్ గుర్తు చేశారు. ప్రస్తుతం బయట ప్రైవేట్ ఆసుపత్రులలో ఒక్క ప్రసవానికి రూ. 1,50,000 నుండి రూ. 1,80,000 వరకు ఖర్చవుతోందని, అంత భారాన్ని మోయడం మధ్యతరగతి మరియు పేద ప్రజలకు సాధ్యం కాదని ఆమె అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందుతోంది. గర్భిణీలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ప్రభుత్వ సేవలపై నమ్మకంతో ఇక్కడే ప్రసవాలు చేయించుకోవాలి.” డాక్టర్ కళ్యాణి, ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ మఠంపల్లిప్రభుత్వం కూడా నార్మల్ డెలివరీలను ప్రోత్సహిస్తూ అన్ని రకాల మందులు, టీకాలు మరియు పౌష్టికాహారాన్ని అందిస్తోందని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆర్టీఐ ప్రజల హక్కు...పారదర్శకతకు పునాది

### -ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ -రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు






నారాయణఖేడ్, ఏప్రిల్ 5:(నిజంచెపుతాం)ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు ఉండాలి, ఆ హక్కును బలపరిచే ముఖ్యమైన చట్టం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని పొందే అధికారం కలిగారన్నారు. ఆర్టీఐ చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుందని అన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన కొన్ని సమాచారం ఇవ్వరని స్పష్టం చేశారు.

### ఆర్టీఐ అంటే ఏమిటి?

ఆర్టీఐ అనగా సమాచారం పొందే హక్కు. ఈ చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు ఎలా పని చేస్తున్నాయి, నిధులు ఎలా వినియోగిస్తున్నారు. వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

ఎందుకు అవసరం? ప్రభుత్వంలో పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గించడంలో సహాయం చేస్తుంది. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలుగుతుంది. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయడానికి ప్రేరణనిస్తుంది.

ఆర్టీఐ ఎలా దరఖాస్తు చేయాలి? సాధారణ కాగితంపై లేదా ఆన్‌లైన్ ద్వారా ఆర్టీఐ దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత శాఖకు ప్రశ్నలు స్పష్టంగా రాయాలి. చిన్న ఫీజు సాధారణంగా రూ.10 చెల్లించాలి. 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి.

### ఏ సమాచారాన్ని పొందవచ్చు?

ప్రభుత్వ పథకాల వివరాలు, ఖర్చుల లెక్కలు, నియామకాలు, టెండర్లు, ప్రజలకు సంబంధించిన సేవల వివరాలు అడగవచ్చు.

### 30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడల

రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ), 2005 ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే నిరాకరించినట్లేగా పరిగణిస్తారు.

ఫస్ట్ అప్పీల్ మీరు అప్లికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజులు పూర్తయ్యాక సంబంధిత విభాగంలోని ప్రథమ అప్పీలు ఉన్నత అధికారి దగ్గర అప్పీల్ వేయాలి, ఇది సాధారణంగా అదే కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారికి అందజేయాలి. సెకండ్ అప్పీల్ ఫస్ట్ అప్పీల్‌కు సరైన సమాధానం రాకపోతే 90 రోజుల్లో కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ వేయాలి. ఫిర్యాదునేరుగా కూడా మీరు సమాచార కమిషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వవచ్చు. అప్లికేషన్ తీసుకోకపోతే ఫీజు అనవసరంగా అడిగితే, సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తే, జరిమానా ఆర్టీఐ అధికారి (పి.ఐ.ఓ) తప్పు చేసినట్లయితే రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. పరిహారం మీకు నష్టం జరిగితే, కమిషన్ పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు అని అన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ని కలిసిన ఓ బి సి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్

ఊరుకొండ మండల్ ఏప్రిల్ 5 (నిజం చెబుతాం)కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్.ఆయన నాయకత్వంలో మరిన్ని ప్రజాసేవలు అందాలని ఆశిస్తున్నాను.కేంద్రం మంత్రి సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణలోని వివిధ ఓబీసీ సామాజిక వర్గాల స్థితిగతులను వివరించి వారి అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని కోరడం ద్వారా తన నాయకత్వం నిరూపించుకున్నారు ఈ భేటీని చూసిన తోటి నాయకులు కార్యకర్తలు ఆయన కార్యదక్షతను కొనియాడుతున్నారు “ పదవుల కేవలం హోదా కోసం కాదు ప్రజల పక్షాన నిలబడటానికే “ అని నిరూపించారు. తెలంగాణలోని జిల్లా ప్రజలే పరమావధిగా సాగుతున్న ఈ ప్రయాణంలో మరెందరో [illegible] ‘స్ఫూర్తిదాయకమని’కొనియాడారు.అభివృద్ధిపై విజన్ కేంద్ర



ప్రభుత్వ పథకాలు జిల్లాలోని క్షేత్రస్థాయి ప్రజలకు చేరేలా కేంద్ర మంత్రితో చర్చించడం ఆయన కార్యచరణ “దక్షతకు నిదర్శనం “.జిల్లాలోని వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తూ,ఏ చిన్న సమస్య వచ్చినా ఆయన దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన వేగం “రాజకీయ చతురతను” చాటుతోంది.”ఈ కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు తాడెం చిన్న, శ్రీకాంత్ జి. అసెంబ్లీ కన్వీనర్.రాజశేఖర్, లక్ష్మణ్, కలవడం జరిగింది.

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్.. 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు.

# ఊర్కొండపేటలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**-సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిధి**

**-ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్**



ఊర్కొండ, ఏప్రిల్ 05: నిజం చెపుతాం నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట గ్రామంలో సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదీ అని ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఊర్కొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం, సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం,వార్డు సభ్యులు,గ్రామ యువకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా (దాల్వా ) వరి కోతలు ప్రారంభం





**- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.**

చర్ల ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) మండలంలో వేసవి వరి పంట (దాల్వా ) కోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో విద్యుత్ మోటార్ల కింద. తాలి పేరు ప్రాజెక్ట్ కాలువల క్రింద సుమారు 2000 వేల ఎకరాలు రైతన్నలు వరి సాగు సేద్యం చేశారు. గత సంవత్సరం ఒక ఎకరాకు 30 నుండి 35 బస్తాలు దిగుబడి రాగా ఈ సంవత్సరం వరి పంట సిరి పొట్ట దశలో వానలు పడడంతో ఒక ఎకరాకు 20 నుండి 25 బస్తాలు దిగుబడులు వచ్చాయి.. వేసవి దాల్వా వరి పంటలు మెండుగానే ఉన్నాయి ఎకరాకు 30 నుండి 40 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నట్లు రైతులు తెలిపారు. తుఫాన్ ప్రభావం కారణంగా అకాల వర్షాల బారిన పడకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరుతున్నారు.

# ఘనంగా గౌతమీ కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**తంబూరి దయాకర్ రెడ్డి,**

**మాజీ జడ్పీటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ రెడ్డి,**



తిరుమలాయపాలెం ఏప్రిల్ 5 నిజం చెప్పుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గల గౌతమీ కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, తో కలిసి మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమం ముఖ్యఅతిథి గా హాజరైన తంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచానికి అనుగుణంగా స్థానికంగా విద్యార్థులకు, కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ పూర్తిస్థాయి మౌలిక వసతులతో నూతన ఆవిష్కరణలతో విద్యాసంస్థ నిర్వహిస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు, విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న, ఉన్నత స్థాయిలో ఉండాలన్న, ఉపాధ్యాయులు చెప్పే పాటలతోపాటు, తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నూతన సాంకేతికతను రంగరించి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ ఉడుగు ఉపేందర్, పాఠశాల డైరెక్టర్ కాంపాటి బాబురావు, పాఠశాల ప్రిన్సిపల్ ఉడుగు అప్పారావు, అధ్యాపకం బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి

గరిడేపల్లి ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాళ్లమల్కపురం గ్రామ సర్పంచ్ కుర్రి మహేష్ బాబూజీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళ్లు అర్పించి, మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు మొదటి కార్మిక మంత్రిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), మరియు ఉప ప్రధానిగా (1979) సేవలందించారు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ రికార్డు ఆయనది. 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపనలో కీలక పాత్ర పోషించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. 1936 నుండి 1986 వరకు, దాదాపు 50 సంవత్సరాల పాటు నిరంతర పార్లమెంటరీ సేవ చేసి రికార్డు సృష్టించారు. రక్షణ మంత్రిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో మరియు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార సంక్షోభాన్ని అధిగమించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గరిడేపల్లి మత్స్యశాఖ చైర్మన్ చామకూరి దశరథ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు, మండల కళాకారుల సంఘం రంగస్థల పండిట్ తోడేటి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం కాశయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, సర్వారం పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు ( డాన్సర్ కాశి), జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, ఆరవ వార్డు నెంబర్ కొత్తపల్లి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మచ్చ హుస్సేన్, పెండెం సైదులు, పిట్ట నాగార్జున, మచ్చ రాంబాబు, మొదలైన వారు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాలలో నిలిచిన నిజమైన దేవుడు యేసుక్రీస్తు





**మరణం పై జీవం సాధించిన విజయమే ఈస్టర్**

**బేతేలు చర్చిపాస్టర్ నందిగామ అమృత రెడ్డి. ఉమా గ్రేస్**

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 5 నిజం చెబుతాం న్యూస్,,మానవాళి పాప విమోచన కోసం తన ప్రాణాలనే తప్పించిన ప్రేమ స్వరూపుడు ఏసుక్రీస్తు ఆయన సిలువ మరణం పై జీవం సాధించిన విజయానికి అసత్యం పై సత్యం, చీకటిపై వెలుగు విజయమే ఈస్టర్ అని బేతేలు ప్రార్థన మందిరం చర్చి పోస్టర్ నందిగామ అమృత రెడ్డి,అన్నారు ఆదివారం మండల పరిధిలోని ఏలు వారి గూడెం బేతేలు ప్రార్థన మందిరాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప విముక్తులను చేయడం కోసం గుడ్ ఫ్రైడే రోజున మరణించి మూడవ రోజైన ఆదివారం రోజున మరణాన్ని గెలిచి తిరిగి లేచిన రోజే ఈస్టర్ పర్వదినం అని మానవాళి కోసం తన ప్రాణం పెట్టి సమాధి గెలిచి తిరిగి లేచిన ఏకైక దేవుడు యేసుక్రీస్తు ప్రభువు మాత్రమేనని హింస, ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి, ప్రేమ, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించడానికే సమాధి నుండి సజీవుడై తిరిగి లేచిన క్రీస్తును ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ప్రేమ, క్షమ, సమానత్వం అనే క్రీస్తు బోధలను అనుసరించాలని, యేసుక్రీస్తు బోధనలు ద్వేషాలు, విద్వేషాలు లేని ప్రేమ, శాంతి, సమానత్వం గల సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడతాయని అన్నారు

ఈ కార్యక్రమంలో ఏలు వారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి.సిస్టర్ ఉమా గ్రే స్, పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి, యోనా రెడ్డి, సంపత్ రెడ్డి, శాంత కుమార్, షడ్రక్ స్టీఫెన్ కాలేబ్ అవరోణ్ పవన్ నిఖిల్ డేవిడ్ రాజు ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి



తల్లాడ ఏప్రిల్ 5. నిజం చెప్తాం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆఫీసు నందు బాబు జగ్జీవన్ రావు జయంతి జరపడం జరిగినది బాపు జగ్జీవన్ రావ్ దళిత కుటుంబం నుంచి ఎన్నో అవమానాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని భారత దేశ ఉప ప్రధానిగా కార్మిక శాఖ మంత్రిగా కేంద్ర మంత్రిగా రక్షణ శాఖ మంత్రిగా ఉపాధి పునర్వాస మంత్రిగా ఇంకా ఎన్నో మంత్రి పదవులు 50 సంవత్సరాల సుదీర్ఘంగా చేసిన వ్యక్తి బాపు జగ్జీవన్ రావ్ అలాంటి మహనీయుల జయంతులు జరుపుకోవటం ఎంతో అదృష్టకరంగా భావిస్తున్నాం ఈరోజు అంజనాపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజనా పురం గ్రామ సర్పంచ్ నల్లగొర్ల కృష్ణయ్య ఉ ప సర్పంచ్ చేతినేని చలపతిరావు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి పార్వతి ఖమ్మం జిల్లా కన్వీనర్ రాంబాబు ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కళ్యాణి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం సీతారాములు కల్లూరు మండల ప్రెసిడెంట్ ఎస్ కే కాసింబి తదితరులు పాల్గొని యొక్క మహనీయుడు జయంతిని విజయవంతం చేయడం జరిగినది నిజం న్యూస్ తల్లాడ

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**- నాగారం బంగ్లాలో రూ.10 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం**



నాగారం,ఏప్రిల్05.నిజం చెపుతానుగ్రామాభివృద్ధియే తమ ధ్యేయమని నాగారం బంగ్లా సర్పంచ్ భయ్యం సుజాత వెంకన్న యాదవ్ తెలిపారు.ఆదివారం నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డులో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్డు పనులను స్థానిక ఉప సర్పంచ్ చీరిక నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనిరెడ్డి మోహన్ రెడ్డి, గుంతకండ్ల ముకుందరెడ్డి, పులగం సంజీవరెడ్డి, గంట రామూర్తి, కన్నెబోయిన వీరయ్య, తోడుసు కొరమల్లు, శంకర్, మల్లయ్య, అనుగ్రహం రెడ్డి, అవిలయ్య, వీరమల్లు, బుచ్చిబాబు, యాకుబ్, వీరన్న, సోమిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల హిందూ సమ్మేళనం జయప్రదం చేయాలి.



నేరేడుచర్ల మార్చి 5./నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఈనెల 19వ తారీఖున నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన కమిటీ సమీక్షా సమావేశం ఆదివారం శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో జరిగింది. హిందూ సమ్మేళనంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని పట్టణంలో నెలకొన్న ఆల్ అన్ని ఆలయాల కమిటీలు, స్వామి మాల దారులు, వాసవి వనిత క్లబ్ వివిధ రకాల హిందూ ధార్మిక సంస్థల వారు విధిగా ఈ హిందూ సమ్మేళనంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో పుర ప్రముఖులు పెద్దలు ఏకాభిప్రాయంతో హిందూ సమ్మేళనం నిర్వాహక అధ్యక్షునిగా రిటైర్డ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పులిజాల రమణారావుని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, తాళ్లూరి సురేష్ రెడ్డి, కొనతం కృష్ణారెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, పులిజాల రమణారావు, కొనతం నాగిరెడ్డి, శంకర్ రెడ్డి కొణతం ఆదిరెడ్డి, సపావత్ రాము గెల్లి శ్రీనివాస్ మా శెట్టి మోహన్, ఇంజమూరి రాము కట్ట గణేష్ రెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి నాగండ్ల వెంకటేశ్వరరావు, కృష్ణవేణి స్కూల్ రమేష్, మచ్చ శ్రీను నటరాజ్ పుల్లయ్య వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు వాసు శ్రీనివాస్ రెడ్డి బలగం రాము పమ్మి రాంబాబు అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.


# వ్యవసాయ కార్మికులకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలి

**- నాగారం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ...ప్రభుత్వ విధానాలపై మట్టిపల్లి సైదులు విమర్శలు**



నాగారం, ఏప్రిల్ 05. నిజం చెపుతాంవ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పేర్కొన్నారు. ఆదివారం నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రెక్కల కష్టం నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనారోగ్యం వచ్చినప్పుడు సరైన వైద్యం అందుబాటులో లేకపోవడం, వారి పిల్లలకు విద్య సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు చేసి కొత్త పేరుతో తీసుకురావడం సరైంది కాదని, పాత విధానంలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బడ్జెట్‌లో ఉపాధి హామీకి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఉపాధి కూలీలకు రోజుకు రెండు సార్లు ఫోటోలు తీయాలనే నిబంధనను ఉపసంహరించుకోవాలని సూచించారు.మార్చి నుంచి ఆగస్టు వరకు సమ్మర్ అలవెన్స్ అమలు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన వేతనాలను అమలు చేసి గ్రామ సభల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ.7,500 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనిస్థలాల్లో త్రాగునీరు, మెడికల్ కిట్, టెంట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ మహాసభకు అధ్యక్షులుగా దేవరకొండ యాదగిరి, గట్టు కాల్వ ఎల్లమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కార్యదర్శి కడెం కుమార్, సీఐటీయూ కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శిగ శీను, చెన్నబోయిన వీరయ్య, మండల నాయకులు కండె బిక్షం, తంగేళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఏస్ లో అక్రమ కొలువుల భర్తీ




హుజూర్నగర్ మండలం ఏప్రిల్ 4 నిజం చెపూతాం
హుజూర్నగర్ మండలం బూరుగడ్డ వ్యవసాయ సహకార సంఘంలో అమరేంద్రుని అక్రమ కొలువులు పోస్టులు భర్తీ చేసి గ్రామంలో నిరుద్యోగులు పెరుగుతున్నారు ఈ పోస్టులను ఏ ప్రతిపాదన ద్వారా భక్తి చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు బూరుగడ్డ సహకార సంఘం స్వయంవరం అమరలింగేశ్వర స్వామి ఏడుకొండల వెంకన్న స్వామిని శాఖలో పోస్టులు భర్తీ చేస్తున్నారు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడంలో మతలబు ఏమిటి వాళ్లతో పాటు కొరివి వీరన్న భద్రాచలం రామన్న ఉన్నవారికి తెలియకుండానే ఈ తంతు నిర్మిస్తున్నారట ఈనెల మార్చి 26 నుండి విధుల్లో చేరిన నట్టుగా చూపి 31 వ తారీకు వరకు గాను 1950 రూపాయలు జీతం ఇచ్చినట్టుగా రికార్డులు చూపుతున్నారని సమాచారం బూరుగడ్డ వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులు ఏసీబీ వాళ్ళ ఆడిట్ చేస్తే ఎన్నో అక్రమాలు కుంభకోణాలు. వెలుగు చూసే అవకాశం ఉంది అని ఒక్కసారి అడిట్ నిర్వహించాలని స్థానిక గ్రామస్తులు రైతులు కోరుకుంటున్నారు వ్యవసాయ సహకార సంఘానికి పాలకవర్గం లేకుండా తీర్మానాలు ఏ పాలకవర్గం ఇస్తున్నారు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు ఇంతకీ మీ కానుకలు ఎంత అందినది స్వామి మీతో పాటు ఇంకా ఎంతమందికి అందినాయి. జనం మహిమలతో చెప్పండి ముడుపులు మత్తులో అధికారులు ఇప్పటికైనా జిల్లా అధికారులు మేల్కొని ఇటువంటి అక్రమ కొలువురు అరికట్టి స్థానిక నిరుద్యోగుల కు ఉద్యోగాలు ఇప్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# 55 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**1972-- 75 సంవత్సరంలో చదువుకున్న వారు.**

**55 సంవత్సరాల కలుసుకున్న పూర్వ విద్యార్థులు పెద్దవారు.**



నేరేడుచర్ల, ఏప్రిల్ 5/నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1972 నుండి 1975 వరకు ఎనిమిది తొమ్మిది పది తరగతులు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు 51 సంవత్సరాలకు తర్వాత కూడా పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలని అందరూ ఒకే చోట కలిసి ఆప్యాయంగా పలకరించుకొని వారి కుటుంబ సభ్యులు 1972- 75 సంవత్సరం నుంచి క్లాస్మెంట్లుగా ఉన్న వారందరూ నేరేడుచర్ల పట్టణంలో కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అప్పటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషంగా వున్నారు చాలామంది పెద్ద వయసుతో కూడిన వారయ్యారు

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 1972 -75 బ్యాచ్ వారు వై. చంద్రశేఖర్ రెడ్డి, ఏ. వెంకటేశ్వర్లు, వి వెంకటేశ్వర్లు,వి. బాల సైదయ్య, పి నరసింహారావు. కే. వెంకట్ రెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు ,ఎస్ వి. సుబ్బారావు, వై నర్సిరెడ్డి,టి. వెంకటేశ్వర్లు, సిహెచ్ జానయ్య, ఆర్ రామారావు, డి. అప్పి రెడ్డి, సిహెచ్ కృష్ణకుమారి, ఎన్ సోమయ్య, జానకి రామారావు, సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు కె.వెంకట రెడ్డిసార్ , వి వేలాద్రి సార్, అయ్యగారు సార్ పాల్గొన్నారు.

# రోడ్డు పైకి మురుగు రాకుండా చర్యలకు ఆదేశాలు

**డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్-**

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విధంగా పనులు చేస్తే సహించేది లేదని అధికారులకు హెచ్చరిక...**

**కోదాడ పట్టణ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి... మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.**



కోదాడ,ఏప్రిల్ 05( నిజం చెపుతాం )కోదాడ మునిసిపల్ పరిధిలోని 13 వ వార్డు నయా నగర్ అనంత గిరి రోడ్ లో డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు స్పందించారు. ఆదివారం అ వార్డు కౌన్సిలర్ గుర్వమ్మ సైది బాబు తో కలిసి రోడ్డు పైకి వస్తున్న మురుగును పరిశీలించారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు వేడుకలు



హుజూర్ నగర్ ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని 11వ వార్డులో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మాజీ ఎంపీటీసీ చింతిరాల నాగయ్య మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు మీసాల శరత్, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి, మంద వెంకటేశ్వర్లు, చిన్న లచ్చయ్య, పల్లె క్రాంతి, సత్యం, పాముల కొండలు, సోమపొంగు వీరబాబు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.హుజూర్నగర్ పట్టణంలోని 11వ వార్డులో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మాజీ ఎంపీటీసీ చింతిరాల నాగయ్య మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు మీసాల శరత్, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి, మంద వెంకటేశ్వర్లు, చిన్న లచ్చయ్య, పల్లె క్రాంతి, సత్యం, పాముల కొండలు, సోమపొంగు వీరబాబు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**స్వాతంత్ర్య సమరయోధుడు ,సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలి-**

**జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు.**



కోదాడ, ఏప్రిల్ 05 ( నిజం చెపుతాం )అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



నాగారం,ఏప్రిల్ 05.నిజం చెప్యూటాంభారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను నాగారం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాగారం బంగ్లా సర్పంచ్ భయ్యం సుజాత, వెంకన్న యాదవ్, చీరిక నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నెబోయిన రామ్మూర్తి యాదవ్, కొనిరెడ్డి మోహన్ రెడ్డి, పులగం సంజీవరెడ్డి, వెంకట బిక్షం, బుర్రి రమేష్, గంట రామూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసి, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**- నాగారం బంగ్లాలో రూ.10 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం**



నాగారం,ఏప్రిల్05.నిజం చెపుతానుగ్రామాభివృద్ధియే తమ ధ్యేయమని నాగారం బంగ్లా సర్పంచ్ భయ్యం సుజాత వెంకన్న యాదవ్ తెలిపారు.ఆదివారం నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డులో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్డు పనులను స్థానిక ఉప సర్పంచ్ చీరిక నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనిరెడ్డి మోహన్ రెడ్డి, గుంతకండ్ల ముకుందరెడ్డి, పులగం సంజీవరెడ్డి, గంట రామూర్తి, కన్నెబోయిన వీరయ్య, తోడుసు కొరమల్లు, శంకర్, మల్లయ్య, అనుగ్రహం రెడ్డి, అవిలయ్య, వీరమల్లు, బుచ్చిబాబు, యాకుబ్, వీరన్న, సోమిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు

**పౌర సరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిటీ మాచన రఘునందన్..**




మాడ్గుల ఏప్రిల్ 05 (నిజం చెపుతాం):పెట్రోల్ బంక్ ల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేయడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంక్ ల సేవలలో 48 గంటల అంతరాయం ఏర్పడినా దానికి సైతం నోటీస్ జారీ చేస్తామన్నారు.నెల రోజుల పాటు బంక్ బంద్ ఉంటే,లైసెన్స్ రద్దు దిశగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.బంక్ లు ఎందుకు మూసి ఉన్నాయి అని చమురు సంస్థలను ఆరా తీయడం జరిగిందన్నారు.సమస్యలు ఏవైనా.. పెట్రోల్ బంక్ ను నిరవధికంగా 2,3 వారాలు మూసి ఉంచడం ఆక్షేపణీయం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి వడ్ల సేకరణ సమయంలో..పెట్రోల్ బంక్ లు మూసి ఉండటం రవాణాకు ఆటంకం కలుగుతుందని ఇది ఏమాత్రం వాంఛనీయం కాదని ఆయన స్పష్టం చేశారు.పెట్రోల్ బంక్ లను నిర్వహించడంలో ఆసక్తి,శక్తి లేకపోతే..ప్రత్యామ్నయ చర్యలు ఎందుకు తీసుకోలేదని చమురు సంస్థల ను ప్రశ్నిశీచాల్సి వస్తుందన్నారు.

# ఇంతకీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ ఎవరి పార్టీ

**వాస్తవాలను చూపిస్తే కేసులు పెడుతున్నారు.**

**బి ఆర్ ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్.**







శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో ఈరోజు శనివారం నాడు మేము గాంధీ పానీతిరు పై సోషల్ మీడియా పోస్టు పెట్టడం వాళ్ళ నా పై కేసు పెడుతావా అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే తీరుపై బిఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి , పెండింగ్ పనులపై అధికారులను ప్రశ్నిస్తే రూలింగ్ పార్టీ ఓర్వలేక తనపై అక్రమ కేసులు పెట్టించారని అతనిపై సెక్షన్ బి 35 పెట్టడం ఎంతవరకు సమాజసం హెచ్చరించారు, ఒక బీసీ ముద్దుబిడ్డ ప్రజల కోసం పోరాడితే ఇలా అక్రమ కేసులు పెట్టి మీరు ఏమి సాధిస్తారని ఎమ్మెల్యే గాంధీని ఈ మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నాను, నేను ఒక తెలంగాణ ఉద్యమకారుడిని తెలంగాణ కోసం ఎన్నో దెబ్బలు తిన్నాము ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరిగాము అలాంటిది ప్రజల మంచి కోసం మీరు కేసు పెడితే ఏమైనా భయపడతాం అనుకుంటున్నారా అని హెచ్చరించారు , అక్రమ కేసులు పెట్టారని మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు మండిపడ్డారు. అణగారిన వర్గాల కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

# అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి.

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో వినాయక మండప వేదిక వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బాబు జగ్జీవన్ రామ్ భావితరాలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్, సీతారాం, నరేందర్, యాదగిరి, గోపాల్, జ్ఞానేశ్వర్, భరత్, రాజు, వినోద్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అందుగుల వాగులో ఈతవనం కబ్జాపై సర్పంచికి ఫిర్యాదు





మాద్గుల ఏప్రిల్ 05 (నిజం చెపుతాం): మండల పరిధిలోని అందుగుల గ్రామంలో ప్రభుత్వ వాగులోని ఒక ఎకరం పొలంలో ఉన్న ఈతవనాన్ని గ్రామానికి చెందిన బుర్రి మైబయ్య అనే వ్యక్తి కబ్జా చేసి ఈతవనం ద్వారా వచ్చే ఆదాయాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నాడని గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సర్పంచ్ పోతులపల్లి శ్రీనుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వాగును కబ్జా చేసి అందులో ఉన్న ఈత వనం ద్వారా వచ్చే ఆదాయాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకోవడం ఎంతవరకు సమజసం అని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ తక్షణమే చొరవ చూపి ఆయన ఆధీనంలో ఉన్న వాగులోని ఈతవనాన్ని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కి అందజేసిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొప్పుల శంకర్,పోలే స్వామి,బుర్రి మహేందర్,గ్యార రమేష్, పోతులపల్లి నాగరాజు,ఎన్నమల్ల రమేష్, ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్





### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 05 (నిజం చెపుతాం)ఆదివారం మహానేత బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులతోపాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి ప్రసంగిస్తూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ బాల్యం నుంచే దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేత అని పేర్కొన్నారు. యువ వయస్సులోనే కేంద్ర మంత్రిగా సేవలందించి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. గ్రీన్ రివల్యూషన్లో ఆయన పాత్ర కీలకమని, అలాగే రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ విమోచన సమయంలో ఆయన నాయకత్వం ఎంతో గొప్పదని వివరించారు. ఉప ప్రధాని హోదాలో కూడా దేశానికి విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ భారత తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఏ ఒక్క వర్గానికి మాత్రమే కాదు, దేశానికే గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు. ఆయన స్వాతంత్ర సమరంలో కీలకపాత్ర పోషించారన్నారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత కూడా ఆయన దేశానికి ఎంతో సేవ చేశారని కలెక్టర్ గుర్తు చేశారు. దేశంలో దాదాపుగా 30 ఏళ్లు అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది అన్నారు. దేశంలో తినడానికి తిండి లేక కష్ట కాలంలో ఉన్న సమయంలో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గ్రీన్ రెవల్యూషన్ వచ్చి దేశ ప్రజల ఆకలి తీర్చిందన్నారు. అదేవిధంగా ఆయన కేంద్ర రక్షణ మంత్రిగా కీలక సేవలను అందించారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి రాంజీరావు, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు గంధం నాగరాజు, చిరంజీవి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు , కే వెంకటేష్, మాదారి భోజరాజు, గంధం గట్టయ్య, కృష్ణయ్య, కే వెంకట్ గౌడ్, డి వెంకటేష్, విశ్వం బాబు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, కౌన్సిలర్లు, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, ఇతర దళిత నాయకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలి



### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (నిజం చెపుతాం)ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల పక్షాన దీక్షలు చేయొచ్చు సమస్యల సాధన కోసం పోరాడవచ్చు కానీ, ప్రజా సమస్యలు చూపుతూ ఎమ్మెల్యే పై వ్యక్తిగతంగా దూషణలతో అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవందలు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చీర్కపల్లి- గొల్లపల్లి రిజర్వాయర్ గత ప్రభుత్వ సహాయం లో ప్రతిపాదించిన విషయం టిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎదుటివారిని గౌరవిస్తే మనల్ని గౌరవిస్తారు అన్న ఇంగిత జ్ఞానం కూడా లేకపోయింది అన్నారు. ప్రజా సమస్యలు చూపుతూ... ఎమ్మెల్యే మేఘా రెడ్డిన్నీ టార్గెట్ చేసి మాట్లాడడం సరైంది కాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్లుకు అర్జీ ద్వారా విన్నవించడం రాజ్యాంగబద్ధంగా అడగడం బాగుంటుందన్నారు. జైలు గోడలు ముద్దాడితే మాకేంటి... చీర్కపల్లి- గొల్లపల్లి రిజర్వాయర్ను ముద్దాడితే మాకేంటి అని ఎద్దేవా చేశారు. స్పష్టమైన అంశాన్ని మాట్లాడకుండా... నోటికొచ్చిన మాట్లాడి మాట్లాడడం ప్రజా సమస్యల పరిష్కరించడం కాదని, ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడు విలువలు మర్చి వ్యవహరించిన తీరును వారు తప్పు పట్టారు. రిజర్వాయర్ గత ప్రభుత్వంలో 2018లో ప్రతిపాదించి, చెన్నారం , చీర్కపల్లి , గొల్లపల్లి గ్రామాలలో ఉన్న రైతుల ప్రజల భూములు పోతాయని మీకు తెలియదా అన్నారు. అందులో దాదాపుగా 200 ఎకరాల భూమిని టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు రెండు ఎకరాలను పట్టా చేయించుకున్న విషయం పై మాట్లాడారు. గత ప్రభుత్వంలో ధర్నా చౌక్ లను లేకుండా చేస్తే.... ప్రజల గోడు వినేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా చౌక్ ను పునరుద్ధరించిందని గుర్తు చేశారు. పోలీస్ పహార్ ఎమ్మెల్యే తిరుగుతున్నారు అంటే... గతంలో కూడా మీ నాయకుడికి పోలీస్ పహార్ ఉన్న విషయాన్ని మరిచారన్నారు. వ్యక్తిగత దూషణ మానుకొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని స్వాగతిస్తూ నడుచుకోవాలని హితువు పలికారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, కౌన్సిలర్ పీతంబర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకి రాములు, ఇర్షాద్ అహ్మద్ , పలువురు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



జడ్చర్ల ఏప్రిల్ 5, (నిజం చెపుతాం) పురపాలక సంఘ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమం పాల్గొన్న చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు కౌన్సిలర్స్ ఉమా శంకర్ గౌడ్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, సుంక సారీ రమేష్, లత, బుక్క మహేష్, మరియు శ్రీ నరేష్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, నాయకులు నర్సింలు, కొండల్, మరియు గుండు విజయ్ కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ వార్డు ఆఫీసర్లు డి కృష్ణయ్య, , శ్రావణ్, శివప్రసాద్, వైష్ణవి పాల్గొన్నారు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్





### దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (నిజం చెపుతాం)స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుబడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారని దేవరకద్ర శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి ప్రశంసించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను మననం చేసుకున్నారు. హరిత విప్లవ ప్రవర్తకుడిగా, వ్యవసాయ మంత్రిగా హైబ్రిడ్ విత్తనాలు, ఎరువులతో భారత దేశంలో ఆహార స్వయం సమృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తోడ్పడునందించాలని ఎమ్మెల్యే సూచించారు. బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు ఘన నివాళులు అర్పించారు

## విద్యార్థులకు క్విజ్ పోటీలు -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వినూత్న కార్యక్రమం



జడ్చర్ల ఏప్రిల్ 5, (నిజం చెపుతాం) పురపాలక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఎ, బి, సి, డి అనే నాలుగు గ్రూపులుగా విభజించి జనరల్ నాలెడ్జ్కు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్పైనా పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా పురుషోత్తం యాదవ్ వ్యవహరించగా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి,చీర్కపల్లి రైతు దీక్షలు చరిత్రలో నిలిచిపోతాయి

### రైతు దీక్షలకు రైతుపక్షపాతి హరీష్ రావు సంఘీభావం

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (నిజం చెపుతాం)హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించిన మాజీ మంత్రి. ఈనెల 9వ తారీఖు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాటానికి సంఘీభావంగా వస్తున్నారని రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి అని శ్రేణులను సమన్వయం చేస్తూ నిరంజన్ రెడ్డి గోపాల్ పేట, బుద్దారం,రెవెల్లి రైతు దీక్షా శిబిరం మరియు ఏదుల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు అనుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కానీ సొంత ప్రయోజనాల కోసం ప్రజల వ్యతిరేకిస్తున్న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. 98రోజులుగా రైతులు మాప్రాంతములో భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేమని ఏదుల రిజర్వాయర్ నుండి కేవలం ఒక తూము ద్వారా మా ప్రాంతం సస్యశామలం అవుతుందని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయడం వల్ల పూర్తిగా నష్టపోతామని రైతులు స్పష్టం చేస్తున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సొమ్ము లూటీ చేయడానికి మొండివైఖరి అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఉద్యమం రాష్ట్ర స్థాయిలో తీసుకుపోవడానికి రైతుల పక్షాన పోరాడడానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు అండగా నిలవడానికి బహిరంగ సభ లో గర్జించబోతున్నారని కాబట్టి రైతులు,ప్రజలు,పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలి అని గౌరవ నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. నిరంజన్ రెడ్డి దీక్షా శిబిరం సందర్శించిన అనంతరం హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించి నాయకులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు దొడ్ల రాములు, తలారి కురుమయ్య, రమేష్, బంకల సునీల్, మహమూద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్గీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల ఏప్రిల్ 5, (నిజం చెపుతాం)మహానేత విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన ఎమ్మెల్యేభారత దేశ మాజీ ఉప ప్రధాని, దళితుల సంక్షేమానికి విశేష సేవలు అందించిన మహానేత బాబు జగ్గీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్గీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్గీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజంలో సమానత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ కి జయంతి నివాళులు అర్పించిన బీసీ సమాజ్...

జడ్చర్ల ఏప్రిల్ 5, (నిజం చెపుతాం)బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి నివాళులు బీసీ సమాజ్ మరియు కుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కేవలం జాతీయ స్థాయి నాయకుడు మాత్రమే కాదు అత్యంత సమర్థుడైన పరిపాలనా దక్షుడైన బహుజన మహానేత అని పేర్కొన్నారు. అణగారిన వర్గం నుండి ఎదిగి దేశంలోని అత్యున్నత పరిపాలనా స్థాయికి చేరిన ఆయన జీవితం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్,



గాయకుడు గోపాల్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బి టి ఎఫ్ అధ్యక్షుడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల ఏప్రిల్ 5, (నిజం చెపుతాం)ఆదివారం మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకోలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిట్టల మురళి మాజీ మూడా డైరెక్టర్ శ్రీకాంత్ మైనార్టీ నాయకులు హఫీజ్ ఉర్ రెహమాన్, బిఆర్ఎస్ నాయకులు ఇమ్ము, నాగిరెడ్డి, వల్లూరు వీరేష్, కరాటే శ్రీను, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు



# ప్రతి వాహనదారులు హెల్మెట్ ధరించడం రక్షణ కవచం అని ధరించాలి.

**మానుకోట డిఎస్పి తిరుపతిరావు.**

గార్ల, ఏప్రిల్ 5, నిజం న్యూస్:-మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు గార్ల మండలం,పెద్ద కిష్టాపురం గ్రామంలో నిర్వహించిన హెల్మెట్ చెకింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పోలీస్ డీఎస్పీ తో పాటు గార్ల--బయ్యారం సీఐ రవీందర్, గార్ల ఎస్సై సాయి కుమార్, మరియు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని, రక్షణ కవచం అనుకోవాలని డీఎస్పీ తిరుపతి రావు వాహన దారులకు పాల్గొన్న అధికారులు సూచించారు.



# బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు





మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 05(నిజం న్యూస్ ) ఆదివారం మానుకోట పట్టణంలో నాయకులు అధికారులు కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడారునేడు దేశవ్యాప్తంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రి బాబు జగజీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చంద్వా గ్రామంలో జన్మించిన ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన, మహాత్మా గాంధీ సిద్ధాంతాలతో ప్రభావితమై బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్రంలో రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా దేశ రక్షణలో కీలక పాత్ర పోషించిన ఆయన, సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేశారు. ముఖ్యంగా దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధికి జీవితాంతం సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# చింత నెక్కొండ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని చింత నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి కార్యక్రమాన్ని జరపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు దబ్బేట యాలాద్రి, గ్రామ పెరిక సంఘం నాయకులు గొర్ల వెంకటేశ్వర్లు, విశ్వకర్మ సంఘం నాయకులు మియాపురం శ్రీనివాస్,అధ్యక్షులు దబ్బేట శ్రీధర్, జీడి ప్రసాద్, దబ్బేట నవీన్, నరేష్ , కరుణాకర్,విష్ణు, విజేందర్, రాజు ,సురేందర్ , ఇల్లందుల దూడయ్య ...తదితరులు పాల్గొని జగ్జీవన్ రావు గారికి నివాళులు అర్పించారు



# జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళితుల సమస్యలు పరిష్కరించండి

**కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్**



పర్వతగిరి నిజం న్యూస్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అట్టడుగు వర్గాల పక్షాన కృషిచేసిన జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో నేడు రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్ డిమాండ్ చేశారు రాష్ట్రంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిన ప్రభుత్వం దాన్ని ఎందుకు అటకెక్కించిందో చెప్పాలన్నారు. ప్రభుత్వం సాంస్కృతిక సారధి కళాకారుల ద్వారా ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా కులాంతర వివాహాల్ని ప్రోత్సహిస్తూ గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలని డిమాండ్ చేశారు

రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 బడ్జెట్లో దళితులకు భారీ కోత విధించిందని, గత ఏడాది 40 వేల కోట్ల రూపాయల కేటాయించిన ప్రభుత్వం, ఈ ఏడాది కేవలం 17 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. రాష్ట్రంలో 143 కుల దురహంకార హత్యలు జరిగాయని చెప్పారు ఇప్పటికైనా కులాంతర వివాహాలకు రక్షణ కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ కామారెడ్డి నిర్మల్ జగిత్యాల జిల్లాలలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు వర్గాలపై ఆకృత్యాలు జరుగుతున్నాయని సాంఘిక బహిష్కరణ జరుగుతున్నాయని చెప్పారు. దేవదాసులు జోగినిల పేరిట దళిత స్త్రీలను అమానవీయంగా తమ జీవితాలు కోల్పోతున్నారని చెప్పారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయాలని పౌర హక్కుల పరిరక్షణ చట్టాన్ని ప్రతినెల చివరిలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు వీటికి సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

# ఘనంగా స్థానిక ఎల్షదాయి చర్చ్‌లో ఈస్టర్ వేడుకలు





**పాస్టర్స్ అనుదీప్ అభిషేక్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,05(నిజం న్యూస్ )స్థానిక ఎల్షదాయి చర్చ్‌లో ఈస్టర్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే సంఘ సభ్యులు కొవ్వొత్తులు చేతబట్టి ప్రార్థనా మందిరం ఆవరణలోకి ప్రవేశించి "జయ జయ యేసు... మరణము గెలిచిన జయ యేసు" అంటూ భక్తిగీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా మరణాన్ని జయించిన జగతిరక్షకుడు యేసుక్రీస్తు ప్రభువును ఘనంగా ఆరాధించారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు సమస్త సంఘ సభ్యులు పాల్గొని, యేసుక్రీస్తు పునరుత్థానం మానవాళికి ఆశ, నిరీక్షణకు ప్రతీక అని విశ్వాసంతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ అనుదీప్ వాక్య సందేశం ఇస్తూ, యేసుక్రీస్తు పునరుత్థానం చారిత్రాత్మకమైనదిగా, ప్రవచనాత్మకమైనదిగా పేర్కొన్నారు. అది సమస్త మానవాళి నిత్యజీవానికి మార్గదర్శకమని తెలిపారు.

అనంతరం ప్రభువు బల్ల సంస్కరణలు నిర్వహించగా, సంఘ సభ్యులు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే చర్చ్ సభ్యులు సేవా కార్యక్రమంగా స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, పాస్టర్ అనుదీప్, అభిషేక్, ఎస్తేరు, జయశ్రీ, రంజిత్, ప్రతాప్, అనూష, ఎలిశమ్మ, శ్రీజన్, ఉదయశ్రీ, రవికుమార్, ఐజక్, చందులాల్, స్టీవెన్, అరుణ్, పేతురు, సామ్యూల్, సుభద్ర, ప్రవీణ్, కృష్ణమనోహర్, భరత్, రమేష్, వనిత, పరిమళ, జోసెఫ్, మత్తయి, రూతమ్మ, శాంతి, గోపి, కీర్తన, బ్లెస్సి, సంజన, నిర్మల, దేవుడు మోహన్, చిన్న, శ్యామ్, వరప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

పర్వత గిరి నిజం న్యూస్ పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసిఘనంగా నివాళి వివిధ సంఘ నాయకులు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం నిలిచి
హరిత విప్లవానికి సారథ్యం వహించి
అంటరాని వారి అభ్యున్నతి కోసం పోరాడిన అన్నారు
అంటరాని వారి సమానత్వం కోసం అన్నారు
తన జీవితాన్ని ధార పోసి
స్వాతంత్ర్య సమర యోధుడుగా ,
సంఘ సంస్కర్తగా బాటలు వేసి
సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కరణ స్వతంత్ర సమరయోధుడు జీవితం దళిత హక్కుల పరిరక్షణ కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన సమాంత మూర్తి అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన అన్నారు
అసమానత,కుల వివక్షను పెకిలించాడు
వలస వాదుల బానిస సంకెళ్లు
తెంచినాడు.



దళిత దీన జనుల శ్రామికుడు
నేటి యువతరానికి స్ఫూర్తి సందేశకుడు అన్నారు
ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీదురు శంకర్, తక్కలపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్. కుసం రామచంద్రు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బొట్ల సుధాకర్, సీనియర్ నాయకులు జంగిల్ బాబు. నరుకుడు రవీందర్, జిల్లా కనకయ్య. భానోత్ భాస్కర్. బోట్ల కనకరాజు. బానోత్ వెంకన్న. జంగిలి యాకయ్య. మునిగే కుమార్ స్వామి. చిదురు తిరుపతి. వర్షం కుమారస్వామి. బొట్ల రాజు,బొట్ల మధు. మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, బొట్ల భాస్కర్, గరువు రాజు. కందికట్ల భాస్కర్. బొట్ల చిన్న వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, మునిగే శ్రీకాంత్, బర్ల రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిజన్ల ధర్నా డిమాండ్లు తీర్చకపోతే సమ్మె.

బయ్యారం: ఏప్రిల్. 05.(నిజం చెపుతాం )విద్యుత్ శాఖలో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వారికీ తగినంత గుర్తింపు లేదని విద్యుత్ శాఖలో ఆర్టిజన్స్ కు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ తో కూడినటువంటి కన్వర్షన్ వర్తింప చేయాలని అలాగే అన్మాడ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేసుకోవాలని స్పాట్ బిల్డర్స్ ని 30 రోజుల పని దినముల వేతనం కల్పించాలని అలాగే వివిధ కారణాలవల్ల ఆర్టిజన్స్ కాకుండా మిగిలిన పోయిన వారిని ఆర్టిజన్స్ గా గుర్తించాలని గత 26,30తారీకుల రోజున డివిజన్ ఆఫీసు ముందు ధర్నా మరియు ఏప్రిల్ 2 తేదీన ధర్నా వంట వార్పు కార్యక్రమాలు చేపట్టారు. అయినా



యాజమాన్యం ప్రభుత్వం స్పందించలేదు కావున ఏప్రిల్ 7 తారీఖున ఎస్పిడిసియల్ ఆఫీస్ ఆవరణలో ధర్నా కార్యక్రమం 8 తారీకు నుండి సమ్మెలో పాల్గొనేందుకు వాల్ పోస్టర్ వివిధ కార్యాలయల వద్ద అతికించారు. కావున విద్యుత్ కార్మిక లోకం 7 తారీఖున ఎస్పిడిసియల్ ఆఫీస్ ధర్నా, 8 తారీకు నుండి సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొనాలని టీవిఏఈ జేఏసీ జిల్లా చైర్మన్ జిల్లోజు అశోక్ డివిజన్ చైర్మన్ డివిజన్ చైర్మన్ ఎండి మసూద్ పాషా డివిజన్ కన్వీనర్ నీరు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వాసం సారంగపాణి పిలుపునిచ్చారు. వీరు వెంట సురేష్ ఏలేందర్ తదితరులు ఉన్నారు.

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో బాధితుల వద్దకే పోలీసులు






**-- మహబూబాబాద్‌లో సత్వర న్యాయం**

**స్టేషన్‌కు రాలేని వారికి ఇంటివద్దే ఫిర్యాదు నమోదు ఇప్పటివరకు 35 కేసులు నమోదు**

**-- ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, మార్చి, 05(నిజం న్యూస్ )బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా పోలీసులు అమలు చేస్తున్న "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానం ప్రజలకు మరింత చేరువగా మారింది. ఈ విధానం ద్వారా పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్న బాధితుల వద్దకే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 35 ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సేవ ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందడమే కాకుండా, పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు.

ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రధాన కేసులు:

మహిళలు, చిన్నారులపై నేరాలు

లైంగిక నేరాలు (పోక్సో ,అత్యాచారం)

**ఎస్సీ / ఎస్టీ అఘాయిత్యాలు**

**ఆస్తి సంబంధిత నేరాలు (చోరీ, దోపిడీ)**

**వృద్ధులపై నేరాలు**

**డౌరీ, చైల్డ్ మ్యారేజ్, ర్యాగింగ్ వంటి ప్రత్యేక చట్టాల కేసులు**

**స్టేషన్‌కు రాలేని బాధితులకు సంబంధించిన ఇతర నేరాలు**

ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు, నేరాలపై వేగంగా చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోంది.

బాధితులకు సత్వర న్యాయం అందించడమే మా లక్ష్యం. ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్ ద్వారా వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాము," అని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లా ప్రజలు ఈ సేవను వినియోగించుకుని నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఆర్టిజన్ల ధర్నా డిమాండ్లు తీర్చకపోతే సమ్మె

బయ్యారం:ఏప్రిల్. 05.(నిజం చెపుతాం )విద్యుత్ శాఖలో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వారికీ తగినంత గుర్తింపు లేదని విద్యుత్ శాఖలో ఆర్టిజన్స్ కు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ తో కూడినటువంటి కన్వర్షన్ వర్తింప చేయాలని అలాగే అన్మాడ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేసుకోవాలని స్పాట్ బిల్డర్స్ ని 30 రోజుల పని దినముల వేతనం కల్పించాలని అలాగే వివిధ కారణాలవల్ల ఆర్టిజన్స్ కాకుండా మిగిలిన పోయిన వారిని ఆర్టిజన్స్ గా గుర్తించాలని గత 26,30తారీకుల రోజున డివిజన్ ఆఫీసు ముందు ధర్నా మరియు ఏప్రిల్ 2 తేదీన ధర్నా వంట వార్పు కార్యక్రమాలు చేపట్టారు. అయినా యాజమాన్యం ప్రభుత్వం స్పందించలేదు కావున ఏప్రిల్ 7 తారీఖున ఎస్పిడిసియల్ ఆఫీస్ ఆవరణలో ధర్నా కార్యక్రమం 8 తారీకు నుండి సమ్మెలో పాల్గొనేందుకు వాల్ పోస్టర్ వివిధ కార్యాలయల వద్ద అతికించారు. కావున విద్యుత్ కార్మిక లోకం 7 తారీఖున



ఎస్పిడిసియల్ ఆఫీస్ ధర్నా, 8 తారీకు నుండి సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొనాలని టీవీఏఈ జేఏసీ జిల్లా చైర్మన్ జిల్లోజు అశోక్ డివిజన్ చైర్మన్ డివిజన్ చైర్మన్ ఎండి మసూద్ పాషా డివిజన్ కన్వీనర్ నీరు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వాసం సారంగపాణి పిలుపునిచ్చారు.వీరు వెంట సురేష్ ఏలేందర్ తదితరులు ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలి




**.-షేక్.మీరా టీపీటీఫ్ మండల మాజీ అధ్యక్షులు.**

బయ్యారం:ఏప్రిల్. 05.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలో గల విజయలక్ష్మి టైల్స్ ఫ్యాక్టరీలో ఐఎఫ్ టీయు జిల్లా జనరల్ కౌన్సిల్ యాకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ కౌన్సిల్ లో టీపీటీఫ్ బయ్యారం మండల మాజీ అధ్యక్షులు షేక్.మీరా పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో కార్మికుల పరిస్థితి చాలా దీనమైన స్థితిలో ఉన్నదని,దీనికి కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం అని ఆయన అన్నారు.ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44 కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దు చేసి 29కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని,ఈ కార్మిక చట్టాల సవరణ వల్ల దేశంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 40 కోట్లకు పైగా ఉన్న కార్మికులకు తీవ్రనష్టం కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు.కార్మిక వర్గ ప్రయోజనాలు విస్మరించిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు.దేశంలోని యావత్ కార్మిక వర్గం కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని,అలాగే కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఉద్యమించాలని అన్నారు.

ఎందరో కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ చేయడం దుర్మార్గమైనదని,ఎనిమిది గంటల పనిదినాన్ని పన్నెండు గంటల పనిదినంగా కేంద్ర ప్రభుత్వం చేసిందని అన్నారు.దేశంలో కార్మిక వర్గం చేసే పోరాటాలకు టీపీటీఫ్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు.ఇఫ్ టీయు జిల్లా నూతన కార్యవర్గాన్ని జనరల్ కౌన్సిల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యాకయ్య (అధ్యక్షులు)లింగ్యా (ఉపాధ్యక్షులు)

కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి (ప్రధానకార్యదర్శి)

సావడి దుర్గాప్రసాద్ (సహాయ కార్యదర్శి)

ఇర్ప శ్రీధర్ (కోశాధికారి)తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్,ప్రధాన కార్యదర్శి షేక్.మదార్.సనప పొమ్మయ్య. కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి,మూతి రాంబాబు,శ్రీధర్,పెద్ద వ ం ా లా న , ల క్ష్మీ నా రా య ం ణ , బ ొ డ ్ ు వ ల్లి వెంకన్న,ఆదినారాయణ,రాంబాబు,కోటేష్,శంకర్,చుక్కమ్మ,శ్రీకాంత్ ,అప్పన్న,అలివేలు,పాషా,బూలి,లింగాచారి తదితరులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధం

**లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు..**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

రామగుండం ఏప్రిల్ 5, (నిజం న్యూస్)గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు. పీసీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ,లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టబద్ధమైన నమోదు ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు.మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు,రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. పునరావృతం అయితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు లేదా అంతకుమించి జరిమానా విధిస్తారని వివరించారు.సంబంధిత వైద్యులు, సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతిపత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేస్తారని పేర్కొన్నారు.




# ఖని:లో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం జయంతి వేడుకలు..

**బహుజనులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి..**

**దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం**

రామగుండం ఏప్రిల్ 5, (నిజం న్యూస్)బాబు జగ్జీవన్ రామ్ 119 వ,జయంతి సందర్భంగా.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని భాస్కరరావు భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో..ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన పెద్దపల్లి జిల్లా డిహెచ్పిఎస్ అధ్యక్షులు,డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఎదిగిన వ్యక్తి కేంద్ర ప్రభుత్వంలో ఉప ప్రధానమంత్రిగా ఎదిగినటువంటి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.కుల వివక్షను ఎదుర్కొని ఎన్నో ఆటుపోట్లను కూడా తట్టుకొని ఎదిగిన వ్యక్తి మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలియజేశారు.వారి ఆశయాల కోసం ఇప్పుడున్న సమాజం పాటుపడి వారి ఆశయాలు నెరవేరే వరకు




పోరాడాలని కులరహిత సమాజం కావాలని తపించిన వారిలో బాబు జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా.. పిలుపునివ్వడం జరిగినది.ఇప్పటికైనా, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సోదరులు సోదరీమణులు అందరూ ఏకమై బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి కంకణ బద్దులు కావాలని కొనియాడారు. దళితులు,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సమాజం చదువుకొని జ్ఞానవంతులు కావాలని కోరుకున్నారు.అప్పుడే సమాజంలో..మార్పులు వస్తాయని భావించారు.ఈ కార్యక్రమంలో.. నాయకులు కనుకుంట్ల రమేష్,మారేపల్లి రవికుమార్,చిలుక ప్రసాద్,మల్లయ్య, రొంటాల లింగయ్య,రమేష్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం..

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**రామగుండం కమిషనరేట్‌లో.. ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**

రామగుండం ఏప్రిల్ 5, (నిజం న్యూస్)భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అన్నారు.గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి,అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని



అన్నారు.మనమందరం కలిసి,పనిచేసి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని,మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,బాబూ జగ్జీవన్ రామ్ సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్,ఆర్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



రామగుండం ఏప్రిల్ 5, (నిజం న్యూస్)మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో..బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ,జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి, పాల్గొన్నారు.

బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,ఉన్నత జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.

చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని,29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో..30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.

అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కోనియాడారు.చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని,అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రిగా పని చేశారని తెలిపారు.స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళు జీవితాన్ని గడిపారని అన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని,అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని,రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,రాజకీయ రంగంలో,సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు.చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు.

1971యుద్ద సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని,అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు.

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం,ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని,వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు

అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో.. రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్,వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీ వన్ లో రెండో విడత ఫ్రెండ్లీ క్రికెయుట్ టోర్నమెంట్ ప్రారంభం

**టాస్ వేసి ప్రారంభించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను**



రామగుండం ఏప్రిల్ 5, (నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న కార్మికులు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ఆహ్లాదంగా..ఉండేందుకు ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో రెండో విడత క్రికెట్ టోర్నమెంట్ ను గుర్తింపు సంఘం ఏఐటియుసి అర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను టాస్ వేసి,ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సింగరేణి లో పని చేస్తున్న యువ కార్మికులు వారి ఆరోగ్యాలు బాగుండాలనే ఆలోచనతో ఏఐటియుసి జి.ఎం.కమిటి మెంబర్ సిర్ర మల్లికార్జున్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పేరు తో గత కొన్ని నెలలుగా అర్జీ వన్ ఏరియాలో వీకేండ్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ లో జిడికె 2వ ఇంక్లైన్ మరియు 2 ఏ ఇంక్లైన్ జట్ల తో పాటు,సివిల్ డిపార్ట్మెంట్ జట్లు పాల్గొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ కు సహకరించిన,అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు మరియు ఇతర అధికారులకు, యూనియన్ నాయకులకు, కార్మికులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని,ఈ నెల 18 న,ఫైనల్ మ్యాచ్ ఉంటుందని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం,దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

**మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 5(నిజం చెపుతాం) స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా పల్లెర్ల సెంటర్ లో వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లుర్పించిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం నిర్మూలనకు దళితుల సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం పనిచేశారని అన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి





యాదగిరిగుట్ట,ఏప్రిల్5(నిజంచెపుతాం)పంచనారసింహులు కొలువై ఉన్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ భారీగా కనిపించింది. సెలవుదినం కావడంతో తెల్లవారుజామున నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని క్యూలైన్లలో బారులు తీరారు.భక్తుల రద్దీతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, పార్కింగ్ ప్రదేశాలు, ఘాట్ రోడ్డు పరిసరాలు సందడిగా మారాయి. ఆలయంలో నిత్యారాధనలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ధర్మదర్శనానికి సుమారు రెండున్నర గంటల సమయం పట్టగా, ప్రత్యేక దర్శనానికి గంటన్నర వరకు సమయం పడుతున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.ఇక కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి సంకల్పాలు చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించగా,మరికొందరు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి తమ కోరికలు తీర్చుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



వలిగొండ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు చత్రపతి యూత్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బొడ్డు వెంకటరమణారెడ్డి విగ్రహావిష్కరణ గావించారు అనంతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సామా కొండల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశీ పాలకుల దాష్టికాలను పటాపంచలు చేస్తూ భారతదేశంలో హిందూ సామ్రాజ్య విస్తరణకు కృషి చేసిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత పునికి పుచ్చుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా నిలిచేలా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వాకిటి అనంతరెడ్డి యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు అనంతరం చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**పానుగోతు బాలు నాయక్**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు వారి తల్లి అయినటువంటి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు,అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు,అద్దాల పంపిణీ,మందుల పంపిణీ అదేవిధంగా గురుకుల పాఠశాలలు,హాస్టల్లు తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తు విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని,నియోజకవర్గం లోని పేద కుటుంబాలకు ఆరోగ్య పరిస్థితి విషమించినట్లయితే వారి రక్షణ నిమిత్తం ఆయన సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించి ఎంతోమంది అభాగ్యులను కాపాడుతున్నారని తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కి మంత్రి పదవి వచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెంది మరో 10 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# నెమిలలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అనగారిన వర్గాల ఆశా కిరణం జగ్జీవన్ రామ్-పులి రాజు**

రాజపేట,ఏప్రిల్ 5(నిజంచెపుతాం)స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నెమిల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పులి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశాభివృద్ధి, అణగారిన వర్గాల హక్కుల సాధనలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి అమోఘమని కొనియాడుతూ, ఆయన ఆలోచనలను అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మార్క శివకుమార్, ఏఎంసి డైరెక్టర్ సిలివేరు బాల్ రాజు, మాయకోటిరాజు, జెట్ట సిద్ధులు, మేక లత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కృషి. ఎమ్ ఎల్ ఏ.**

**బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వతంత్ర సమరయోధుడు, కలెక్టర్.**

**దేశ రక్షణ లో, జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శం. చైర్మన్**

**హరిత విప్లవానికి మూలకారకుడు జీవన్ రామ్, సర్పంచ్**

భూపాలపల్లి మహాదేవపూర్ మార్చ్ 5 (నిజం న్యూస్) మాజీ ఉ పరాష్ట్రపతి స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలో షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే జిల్లాలోని పలు మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి సేవలను కొనియాడతూ, జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

**జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కృషి. ఎమ్ ఎల్ ఏ.**

జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకల సందర్భంగా, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అలాగే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య మరియు వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనసభ్యుడు పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం వారి కూతురైన మీరా కుమారి కి స్పీకర్ పదవి ఇచ్చి సముచిత గౌరవాన్ని అందించడం జరిగిందని గండ్ర సత్యనారాయణ రావు గుర్తు చేశారు. దేశానికి సేవలందించిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒకరని, జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలి ల అభివృద్ధి కొరకు పది కోట్లు మంజూరు చేశామని, విగ్రహాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.

**బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వతంత్ర సమరయోధుడు, కలెక్టర్.**

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బీహార్ లోని చిన్న గ్రామంలో జన్మించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రి ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలు అందించారని , కొనియాడుతూ స్వతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొని గొప్ప స్వతంత్ర సమరయోధుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి పట్టుదల తో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని, అలాంటి మార్గదర్శకాన్ని అందించిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు కలెక్టర్. అంతేకాకుండా సామాజిక న్యాయం కోసం విశేషమైన కృషిని చేసిన వ్యక్తి 1971లో ఇండియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో మన రక్షణ మంత్రిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు కలెక్టర్. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిరా పట్టణ కౌన్సిలర్లు ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ కమిటీ సభ్యులు బీసీ సంఘం నాయకులు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**దేశ రక్షణ లో, జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శం. చైర్మన్.**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి ఉత్సవాలు మహాదేవపూర్ మండల కేంద్రంలో, అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు తోపాటు సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలోని గ్రామీణ బ్యాంక్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన ప్రదేశం వద్ద జయంతి వేడుకలను పెద్ద మొత్తంలో నిర్వహించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, 1971 యుద్ధంలో భారతదేశం సాధించిన విజయానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి నాయకత్వం, దేశానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని, నేటి యువత మరియు ప్రజలు కూడా వారి మార్గదర్శకాన్ని ఆచరించాలని అన్నారు. అలాగే సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ, దేశంలో ఆకలి బాధను తీరుస్తూ హరిత విప్లవానికి బాబా జగ్జీవన్ రామ్, పునాది వేశారని హరిత విప్లవంతో వ్యవసాయ రంగంలో మార్పు సాధ్యమై ప్రజల ఆకలి బాధను తీర్చిన గొప్ప యోధుడు అని అన్నారు సర్పంచ్. జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కుల సంఘాల నాయకులు, బాబా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.తుంగల శ్రీజ సంతోష్,ఉప సర్పంచ్, మహాదేవపూర్వార్డు సభ్యులు: నల్లబుగ్గ సమ్మయ్య వార్డు సభ్యులు కొండపల్లి రాములు, గడ్డం స్వామి, చంద్రశేఖర్,ఆస్ రార్ ఖురేషి ఎండి నయుం.లింగాల రామయ్య,ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,మెరుగు లక్ష్మణ్,మహాదేవపూర్ మండల అధ్యక్షులు, తారాచంద్,దళిత సంఘం నాయకులు,కుంభం పద్మకాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్,సముద్రాల తిరుపతి బీసీ సంఘం నాయకులువెన్నంపల్లి మహేష్ జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్,ఎండి అక్రమ్ షంషీర్ మైనార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు,పంతకాని శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు తహసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ సమగ్ర అభివృద్ధికి,సామాజిక న్యాయం స్థాపనకు విశేష కృషి చేశారని కొనియాడారు.ముఖ్యంగా పేదలు,దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన ఆలోచనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని,అందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు.కార్యక్రమంలో



కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.లబ్ధిదారులు 21,000 రూపాయలు ఉడుగుండ్ల సత్తమ్మ,భర్త నరసింహ,60,000 రూపాయలు రాజన్నబావి కి చెందిన చిల్లర శంకరయ్య,తండ్రి పాపయ్య కి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్రి ఎట్టయ్యా,గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రి ఐలయ్య,గ్రామ నాయకులు నర్రి లింగస్వామి ఆరోతేజ్,నర్రి మల్లేశం,10వ వార్డ్ మెంబర్ సిరిపంగి మీనయ్య,బద్దుల పరశు రాములు,బద్దుల అంజయ్య, సిరిపంగి పెద్దులు,గుండ్లపల్లి



నరసింహ,పందుల లింగస్వామి,పందుల మహేష్,నర్రి లింగస్వామి,మాచర్ల వినయ్ కుమార్,ఏచూరి ఆకాష్,తోటకూరి వెంకటేష్,తదితరులు,పాల్గొన్నారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

## సర్పంచ్ ఎర్ర కవితా సైదులు

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుజ్జ గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సర్పంచ్ ఎర్ర కవితా సైదులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్ర కవిత సైదులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు.భారతదేశానికి ఆయన విశేషమైన సేవలను అందించారని చెప్పారు. ఈ



కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లింగస్వామి,నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన నాయకులు

ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)ఆలేరు పట్టణ కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జాంబవ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఆదివారం బస్టాండ్ ముందు ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఆ సంఘం అధ్యక్షుడు యువకవి,రచయిత బైరపాక స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రైతుకూలీ వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు,ఆ సంఘం సభ్యులు సంగి నవీన్,బైరపాక



యాదగిరి,బీస భిక్షపతి,కొరటూరి ఆంజనేయులు,గ్యార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు హామీలు వెంటనే అమలు చేయాలి: జూకంటి పౌలు




ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)ఆలేరు మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి ₹12,000 ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (వీ+బీ=జు+ఆ) కొత్త పేర్లతో బలహీనపరచాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.పాత విధానంలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పనుల్లో కూలీలకు రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని,ప్రతి కార్మికుడికి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని,రోజుకూలిని ₹600కు పెంచాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సవరించిన వ్యవసాయ కార్మికుల వేతనాలను అమలు చేసి,గ్రామసభలు నిర్వహించి పెరిగిన కూలి రేట్లను గ్రామాల్లో ప్రచారం చేయాలని అన్నారు.50 సంవత్సరాలు పూర్తైన వ్యవసాయ కార్మికులకు ₹7,000 పింఛన్ ఇవ్వాలని,పని ప్రదేశాల్లో తాగునీరు,టెంట్లు,ఫస్ట్ ఎయిడ్,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని,పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో మిట్ట శంకరయ్య, కేతావత్తు లక్ష్మి, పుట్టల రత్నం, చౌడబోయిన యాదగిరి, ఎలగందుల రాములు, జాలపు లక్ష్మి, మధ్యబోయిన ఉప్పలయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



డిండి,ఏప్రిల్ 05,నిజం చెపుతాం :డిండి మండల కేంద్రములో నేడు ప్రభుత్వ కార్యాలయలలో స్థానిక తహసీల్దార్ కార్యాలయములో మరియు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహము వద్ద పూల మాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు, జయంతి వేడుకలు అర్కపల్లి శ్రీను, బొల్లె శైలేష్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లె శైలేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. అర్కపల్లి శ్రీను మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాట యోధుడు డీహ రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా భారతదేశానికి ఆయన విశేషమైన సేవలను అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎదుర్ల విజయ్ కుమార్, భూషిపాక బాలయ్య, గుర్రం సురేష్ ఆరెకంటి యాదగిరి, లోకేష్, గంగయ్య, వినోద్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా ఉచిత వైద్య సేవలు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## సర్పంచ్ లోడె రఘు గౌడ్ చేతులు మీదుగా

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 05,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాల లో భాగంగా జనగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ లోడె రఘు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.అదేవిధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయనిధి),పేద ప్రజల పాలిట వరం లాంటిదని ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,వార్డు మెంబర్లు మంచాల ఏసు,మంచాల రవీందర్,గడ్డం లీలావతి రాజు,గడ్డం యాదయ్య,గడ్డం మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.





# స్పీకర్ అయ్యన్న పాత్రుడును పదవి నుండి భర్తరఫ్ చేయాలి



అనంతగిరి ఏప్రిల్5 నిజం చెపుతాం ( న్యూస్):నర్సీపట్నం మరిడి మాంబ జాతరలో దళితుడిని బహిరం గంగా చంప పై కొట్టి అవ మానించన స్పీకర్ అయ్యన్న పాత్రుడును పదవి నుండి భర్తరఫ్ చేయాలని కోర్టు సుమోటోగా కేసును స్వీకరించి ఎస్సీ ఎస్టీ ఎట్రాసీటి ఎక్ట్రా క్రింద కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేసారు ఆదివారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు అనంతరం మాట్లాడారు,పండగలో డప్పు కొట్ట దానికి వచ్చిన దళితుడిని స్పీకర్ చెంప పగల గొట్టడాన్ని అయిన తప్పు బట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది సమక్షంలో దళితుడిని బహి రంగంగా కొట్టడం స్పీకర్ అహంకారానికి నిదర్శనమ న్నారు.పండగలో ప్రజలంతా సంతోషంతో ఉంటే,దళితుడు కాలు పోరపాటున స్పీకర్ కుతగి నందుకు దాడికి దిగడం అమానుషమన్నారు.తప్పును సరి దిద్దు కోకుండా బాధి తుడిని బెదిరించి దళితుని చేత తనె తప్పు చేసినట్లు ప్రకటన ఇప్పించడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శన మన్నారు రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ఈవిధంగా దాడి చేయటం దారుణ మన్నారు.స్పీకర్ వంటి వ్యక్తుల వల్లే దళితులపై దాడులు నానాటికీ పెరుగుపోతు న్నాయన్నారు.రాష్ట్రంలో అత్యున్నత పదవుల్లో ఉన్నవారె ఇటువంటి చర్యలు పూనుకుంటే ధళితులకు రక్షణ ఏముం టుందని ప్రశ్నించారు పక్క నియోజక వర్గంలో హోమంత్రి అనిత దళితులు ఓట్లు గెలిచి రాష్ట్ర హోంమంత్రి పదవిని పోందిన దళితులకు అన్యాయం జరిగితే నోరు విప్పక పోవడం దారుణ మన్నారు రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ పదవుల్లో ఉన్న రఘు రామారాజు గాని అయ్యన్నపాత్రుడు ఇద్దరు దోందుకు దోందెనని పేర్కొన్నారు ఇటువంటి వ్యక్తులను ఒక్కక్షణం కూడా పదవుల్లో ఉండే అర్హత లెదన్నారు తక్షణమే స్పీకర్ అయ్యన్న పాత్రుడును పదవి నుండి తోలగించాలని హోమంత్రి అనిత వెంటనే జోక్యం చేసు కోవాలని కోర్టు దళితులకు రక్షణగా కేసు నమోదు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి





ఇల్లంతకుంట ఏప్రిల్5(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు,సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు వారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఇల్లంతకుంట బస్ స్టాండ్ ఆవరణలో కేకు కట్ చేసి వారి ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాసుపాక సురేష్ ,బొద్దు వెంకటేశం,తడికపెల్లి భూమయ్య ,మంద రవి,బద్దం హనుమంత్ రెడ్డి, గుండేటి రాజు పోచమ్మ టెంపుల్ చైర్మన్ కొలపురి అంతగిరి, రాగటి రమేష్,పున్ని రాజేశం, ఎలుకపెల్లి కుమార్,మంద ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ టౌన్15 ఏళ్ల నాటి హత్య కేసులో వీడిన మిస్టరీ: తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )వేములవాడ పోలీసుల పక్కా స్కెచ్: పదేళ్లుగా పరారీలో ఉన్న హంతకుడు కొండపల్లి బుచ్చయ్య రిమాండ్

ప్రజ్ఞాపూర్ వద్ద చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఒక దారుణ హత్య కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. 2011లో వేములవాడకు చెందిన కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటనపై అప్పట్లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ పూర్తయి నిందితుడికి శిక్ష ఖరారైనప్పటికీ, బుచ్చయ్య చాలా కాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో గౌరవ న్యాయస్థానం నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సిఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సై రామ్మోహన్ మరియు కానిస్టేబుళ్లు గోపాల్, ఇమ్రాన్ లు ప్రత్యేక



నిఘా పెట్టి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడు బుచ్చయ్యను పట్టుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ నిందితుడి అరెస్టును విజయవంతంగా పూర్తి చేసిన ఎస్సై మరియు సిబ్బందిని సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతన్నలార అధైర్య పడవద్దు అండగా ఉంటాం

## అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలనుఅ పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు స్పష్టం చేశారు..



# "ఉద్యమ పంథాలో ఎదిగిన మన మానుకోట మట్టి బిడ్డ

### -- డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ప్రజాసేవకు సిద్ధం"

స్టేట్ బ్యూరో ఏప్రిల్ 5 (నిజం న్యూస్) మానుకోట ప్రాంతానికి చెందిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ సామాన్య మధ్యతరగతి బీసీ గౌడ్ సామాజిక వర్గంలో జన్మించి, తన కృషి, పట్టుదలతో ఉన్నత విద్యను సాధించి ప్రజాసేవ మార్గంలో అడుగులు వేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. తల్లి శ్రీమతి అరుణ, తండ్రి యాకయ్య దంపతులకు జన్మించిన శ్రీకాంత్ గౌడ్ భార్య శ్వేత, కుమార్తె సుదీక్షతో కుటుంబ జీవితం కొనసాగిస్తున్నారు. చిన్న నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆయన, ఇనుగుర్తి జడ్పి హై స్కూల్లో ప్రాథమికోన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం జమాండ్లపల్లి విద్యాభారతి గురుకులంలో 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఇంటర్, డిగ్రీ విద్యను మానుకోట పట్టణంలో పూర్తి చేసిన అనంతరం కొంతకాలం నెల్లికుదురు మండలం గీతాంజలి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించారు. తర్వాత హన్మకొండలో ఇంటర్మీడియట్ లెక్చరర్గా పనిచేశారు. అతను కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి, మాస్టర్ ఆఫ్ టూరిజం మేనేజ్మెంట్ (మీవీ) లో పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ (గ్రాష్ట్ర.ఐ) ప్రదానం చేసింది. విద్యా రంగంలో సాధించిన ఈ విజయాలు ఆయన ప్రతిభను ప్రతిబింబించాయి.

### రాజకీయ జీవితం -- ఉద్యమాల పథం

చిన్ననాటి నుంచే సామాజిక భావాలు కలిగిన శ్రీకాంత్ గౌడ్ 2001లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ద్వారా ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభించారు. 2005లో టీఆర్ఎస్వీ విద్యార్థి సంఘంలో చేరి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. యూనివర్సిటీ స్థాయిలో ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన అనేక నిరసనలు, దీక్షలు, మిలిటెంట్ పోరాటాల్లో పాల్గొని కేసులు ఎదుర్కొని, జైలు జీవితం కూడా అనుభవించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సగర్ హారం, మిలియన్ మార్చ్, అసెంబ్లీ ముట్టడి, సడక్ బంద్ వంటి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

### కల్వకుంట్ల కవితతో రాజకీయ ప్రయాణం

2009లో తెలంగాణ ప్రకటన వెనక్కి వెళ్లిన సందర్భంలో ఆయన చేసిన పోరాటాన్ని గమనించిన కల్వకుంట్ల కవిత ఆహ్వానం మేరకు 2010లో జాగృతి సంస్థలో చేరారు. వరంగల్లో భారీ విద్యార్థి సభ నిర్వహించి జాగృతి సంస్థను ఉమ్మడి వరంగల్ జిల్లాలో బలోపేతం చేశారు. కొంతకాలం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి సంస్థను రాష్ట్ర స్థాయిలో విస్తరించారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాల్కొండ నియోజకవర్గానికి ఎన్నికల ఇంచార్జ్గా నియమితులై సమర్థంగా పని చేసి, అధిక మెజారిటీ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా, బతుకమ్మ ఇంచార్జ్గా, నిజామాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్గా, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

### ప్రజాసేవే లక్ష్యం



తెలంగాణ ఉద్యమంలో తన పాత్రతో ప్రజల్లో విశ్వాసం సంపాదించిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం, మహిళల సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సంకల్పించారు. జిల్లాలో ఏర్పడబోయే కొత్త నియోజకవర్గాల నుంచి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అనుచరులు తెలిపారు.

### ప్రజల ఆశీర్వాదంతో ముందుకు ..

ఉద్యమ పంథాలో ఎదిగిన ఈ మానుకోట మట్టి బిడ్డను ప్రజలు ఆదరించి, ప్రజాసేవకు అవకాశం కల్పించాలని జిల్లా ప్రజలకు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## వేములవాడలో భీమేశ్వర స్వామి దర్శించుకున్న టీజీఎస్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన సీఎండీ



వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎస్పీడీసియల్ చైర్మన్ ఊ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా, సీఎండీ వినయంతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) శ్రీ జి. శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.

## అకాల వర్షం పిడుగుపాటుతో వేములవాడ మున్సిపల్ పరిధిలో 2 గేదెలు మృతి



వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యోరూపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు 2 పాడి గేదెలు (బర్రెలు) మృతి చెందాయి. గ్రామానికి చెందిన యువరైతు ఉల్లెందుల రఘుపతికి చెందిన పాడి గేదెలు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. గేదెల విలువ దాదాపు రూ. 1,50,000 వరకు ఉంటుందని రైతు రఘుపతి తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



### దేశ రక్షణ, అభివృద్ధిలో జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త అయిన జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలందించారని తెలిపారు. వివిధ కీలక మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ మంత్రిగా పనిచేసిన సమయంలో హరిత విప్లవం విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించి, దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. అలాగే రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో ధైర్యసాహసాలు ప్రదర్శించారని, ఆయన సేవలు యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, సురేష్, రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో



వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )హరిత విప్లవ సారథి జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం: మున్సిపల్ చైర్మన్భారత మాజీ ఉప ప్రధాని, నవభారత నిర్మాణ శిల్పి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ అధికారులు మరియు కౌన్సిలర్లతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం భోజ్పుర్ జిల్లాలోని చాంద్వా గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ తన అకుంఠిత దీక్షతో భారత రాజకీయాల్లో అగ్రస్థానానికి ఎదిగారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్లో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన దాదాపు 40 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యునిగా అప్రహత సేవలందించి ప్రపంచ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు.

### వేములవాడ డివిజన్ కేంద్రంలో

వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం ) వేములవాడ డివిజన్ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం వేములవాడ డివిజన్ కమిటీ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళితులు మరియు కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దళితులు, కార్మికులు మరియు పేద ప్రజలకు హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరణలో పెట్టారని పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దుమ్మ ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు బొడ్డు రాములు, అవునూరి ప్రభాకర్, గుండ థామస్, నీరాటి శ్రీనివాస్, ప్యారం లక్ష్మీనారాయణ, బొడ్డు నారాయణ, గసికంటి ప్రభాకర్, గుడిసె మనోజ్ కుమార్, ఎరెల్లి నారాయణ, శేఖర్ సేనాపతి, జింక శ్రీధర్, గుడిసె కరుణకర్, నేదూరి నర్సయ్య, సామర్ల ప్రతాప్, నేదూరి రమేష్, గుడిసె కిషన్, అవునూరి వెంకటేష్, అరుణ్, శ్రీను,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్లో మరో డ్రగ్స్ పార్టీ భగ్నం.. తారామతి రిసార్ట్పై ఈగల్ టీమ్ దాడులు

### గోల్కొండ తారామతి రిసార్ట్పై నిన్న అర్ధరాత్రి ఈగల్ టీమ్ ఆకస్మిక దాడి

### హైప్రొఫైల్ పార్టీలో డ్రగ్స్ వాడుతున్నారన్న పక్కా సమాచారంతో తనిఖీలు



### పార్టీలో పాల్గొన్న పలువురు యువతీయువకులకు అక్కడికక్కడే డ్రగ్స్ పరీక్షలు

### ఈవెంట్లో బాలీవుడ్ నటులు కూడా పాల్గొన్నట్లు ప్రచారం

తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' బృందం, నగరంలో మరోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. నిన్న అర్ధరాత్రి గోల్కొండ సమీపంలోని చారిత్రాత్మక తారామతి బారాదరి రిసార్ట్లో జరుగుతున్న ఓ హైప్రొఫైల్ పార్టీపై ఈగల్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు.'జాక్ అండ్ జాన్సన్' పేరుతో జరుగుతున్న ఈ ఈవెంట్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఈగల్ టీమ్కు పక్కా సమాచారం అందింది. దీంతో హైదరాబాద్ సిటీ టాస్క్ఫోర్స్ సహకారంతో అధికారులు రంగంలోకి దిగారు. అర్ధరాత్రి సమయంలో రిసార్ట్ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, పార్టీలో ఉన్న వారిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. శనివారం కావడంతో ఈ పార్టీకి భారీ సంఖ్యలో యువతీయువకులు హాజరయ్యారని, వీరిలో కొందరు బాలీవుడ్ నటులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ సందర్భంగా అనుమానం వచ్చిన పలువురికి అక్కడికక్కడే డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రిసార్ట్ మొత్తాన్ని జల్లెడ పడుతూ, మాదకద్రవ్యాల కోసం ముమ్మరంగా గాలించారు. రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే 'ఈగల్ టీమ్ను ఏర్పాటు చేసి, అత్యాధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో పబ్లు, రిసార్టులు, ఫామ్హౌస్లపై నిరంతరం నిఘా పెడుతున్నారు. ఇటీవల కొండాపూర్లోని ఓ పబ్పై దాడి చేసి, డ్రగ్స్ తీసుకున్న పలువురిని అరెస్ట్ చేసిన తర్వాత ఈగల్ బృందం చేపట్టిన మరో పెద్ద ఆపరేషన్ ఇదే కావడం గమనార్హం. అయితే, తారామతి రిసార్ట్లో నిర్వహించిన పరీక్షల్లో ఎంతమందికి పాజిటివ్ వచ్చింది, ఎవరెవరిని అదుపులోకి తీసుకున్నారు, ఏమైనా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారా అనే పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ వేములవాడ సంఘమునకు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది

వేములవాడ ఏప్రిల్ 5 ( నిజంచెపుతాం )విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది సంఘమునకు అధ్యక్షులుగా దర్శనాల రాములు చారి ప్రధాన కార్యదర్శిగా బాగోజీ ఆంజనేయులు చారి కోశాధికారిగా కాసర్ల కర్ణాకర్ చారి గౌరవ అధ్యక్షులుగా దర్శనాల శంకరయ్య చారి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చందనగిరి గోపాల చారి ముఖ్య అతిథులుగా హాజరైనారు అతిథులుగా వేములవాడ మండల అధ్యక్షులు చందన రవీందర్ చారి సిరిసిల్ల మండల అధ్యక్షులు సనుగుల రవీందర్ చారి కోనరావుపేట అధ్యక్షులు సంకోజి సత్తయ్య చారి బోయినపల్లి మండల అధ్యక్షులు పోలోది జగదీశ్వర చారి నాయకులు సంకోజి రామలింగం సనుగుల నాగభూషణం పుప్పాల దేవయ్య వేములవాడ దుర్గయ్య చందనం జగన్నాథం తిరుపతి రాజు వీరాచారి శ్రీనివాస్ మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

